సాక్షి 24|7

పెద్దపల్లి

శనివారం 19-8-2017

శివాజీ సమకాలికుడు సర్వాయి



- వివరాలు 2లో▸

నేడు కీలక భేటీ

- హైదరాబాద్ సమావేశానికి హాజరుకానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు..
- ఉదయం మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో.. సాయంత్రం మంత్రి హరీశ్‌రావుతో..
- ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి.. 'డబుల్' ఇళ్లు, భూ సేకరణ తదితర అంశాలపై చర్చ
- నామినేటెడ్, పార్టీ పదవులపైనా చర్చ జరిగే అవకాశం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు శనివారం హైదరాబాద్‌లో భేటీ కానున్నారు. ఉదయం, సాయంత్రం రెండు విడతలుగా నిర్వహించే ఈ సమావేశం అత్యంత కీలకమైనదిగా తెలుస్తోంది. జిల్లాలో ఇటీవలి పరిణామాలు, ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, భూ సేకరణ, పెండింగ్ పథకాలు, పార్టీ బలోపేతం, నామినేటెడ్, సంస్థాగత పదవుల నియామకం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిసింది. మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్, ఎంపీలు బి.వినోద్‌కుమార్, కల్వకుంట్ల కవిత, బాల్క సుమన్‌తోపాటు 11 మంది ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల అత్యవసర భేటీ చర్చనీయాంశంగా మారింది.

సాక్షి, కరీంనగర్:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సభ్యత్వ నమోదు, హైదరాబాద్‌లో ఏప్రిల్ 21న నిర్వహించే ప్లీనరీ తదితర అంశాలపై నిర్వహించిన కీలక భేటీ అనంతరం శనివారం జరిగే ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. శుక్రవారం కరీంనగర్ జిల్లాలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో మంత్రి ఈటల రాజేందర్ జమ్మికుంటలో మోడల్ పోలీసుస్టేషన్, సీసీ కెమెరాలు,

- మిగతా 2లో▸





ఇన్‌చార్జి కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న మక్కాన్‌సింగ్

అడ్డుగోడలు బద్దలుగొడతం

శాప్‌మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

-సాక్షి, పెద్దపల్లి

6లో

పొమ్మనలేక పొగాకు!



- ప్రోత్సాహం అందని పొగాకు రైతులు
- చైనా, రష్యా ప్రాంతాలకు తగ్గిన ఎగుమతులు
- ఆంధ్రాలో తెలంగాణ రైతులకు భంగపాటు
- కరువైన మార్కెట్ సౌకర్యం
- లైసెన్సులు అమ్ముకున్న రైతులు

- మంథని

- వివరాలు 2లో▸

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు

శుభవార్త

- కనీస వేతనాల అమలుకు కేంద్రం నిర్ణయం
- ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి
- 14,921 మంది కార్మికులకు లబ్ధి
- యాజమాన్యంపై నెలకు రూ.2.7 కోట్ల భారం



గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో వివిధ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న వారికి శుభవార్త. ఇకపై వారికి కనీస వేతనాలు అందనున్నాయి. ఈ మేరకు కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సవరించిన కనీసవేతనాలను ఈ ఏడాది జనవరి 19 నుంచి అమలుచేయాలని

- మిగతా 2లో▸

పెద్దపల్లి । శనివారం । ఆగస్టు । 19 । 2017 సాక్షి

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు శుభవార్త

▶మొదటిపేజీ తరువాయి

సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. కేంద్రం నిర్ణయంతో సంస్థలో పనిచేస్తున్న 14,921 మందికి లబ్ధి కలగనుందని సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ శుక్రవారం తెలిపారు. సింగరేణిలో సివిల్, హౌస్‌కీపింగ్, గెస్ట్ హౌస్‌లు, ఫారెస్ట్రీ, సెక్యూరిటీ, మైనింగ్ తదితర ఔట్‌సోర్సింగ్ విభాగాల్లో కాంట్రాక్టర్ల ద్వారా పనిచేస్తున్నవారికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాలను కంపెనీ అందిస్తోంది. యాజమాన్యం ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపుదల పట్ల సానుకూల నిర్ణయం తీసుకుని కేంద్ర ప్రభుత్వం సవరించిన కనీస వేతనాల అమలుకు నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు 18న సంబంధిత శాఖల వారికి సర్క్యులర్ జారీ చేసింది. సవరించిన కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలు అమలు చేయడంతో కంపెనీపై నెలకు రూ.2.7 కోట్ల అదనపు భారం పడనుంది.

కార్మికులకు అందనున్న వేతనాలు ఇలా..

ఇప్పటివరకు అన్‌స్కిల్డ్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనం కింద రోజుకు రూ.313.25 చెల్లిస్తుండగా.. కొత్త వేతనాల ప్రకారం ఇది రూ.350కి పెరగనుంది. అలాగే ప్రైవేట్ సెక్యూరిటీగార్డులకు పాత వేతనాల ప్రకారం రూ.330.64 చెల్లిస్తుండగా.. కొత్త వేతనాల ప్రకారం రూ.494 చెల్లించనున్నారు. దీనిపై పూర్తి విధివిధానాలతో కూడిన మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ కనీస వేతనాలను అమలు చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల ప్రతినిధులు ఈనెల 14న హైదరాబాద్‌లోని డిప్యూటీ సీఎల్‌సీ కార్యాలయం వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళన చేపట్టారు. స్పందించిన యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసింది. కేంద్రప్రభుత్వ వేతనాలను అమలు చేయడం పట్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మెటర్నిటీ సెలవు 26 వారాలకు పెంపు..

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహిళా (ఎన్‌సీడబ్ల్యూఏ) ఉద్యోగినులకు ప్రస్తుతం ఉన్న 12 వారాల మెటర్నిటీ సెలవును 26 వారాలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ఉద్యోగి డెలివరీ అంచనా సమయానికి ముందు ఎనిమిది వారాలకు మించకుండా ఈ మొత్తం సెలవును వినియోగించుకోవాల్సి ఉంటుంది. మెటర్నిటీ బెనిఫిట్ చట్టం–1961లో మార్పులు చేసి ప్రభుత్వ అధికారిక గెజిట్‌లో ప్రచురించిన నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఈ మెటర్నిటీ సెలవులను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న మహిళా ఉద్యోగుల విషయంలో ఇంతకుముందు ఉన్నట్లుగానే 12 వారాల సెలవు కొనసాగిస్తారు.

శివాజీ సమకాలికుడు సర్వాయి

- చరిత్రను కనుమరుగుచేసిన పాలకులు
- విగ్రహావిష్కరణలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మంథని: బహుజనులకు రాజ్యాధికారం దిశగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంథని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాపన్న విగ్రహాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పుట్ట మధుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. సర్వాయి పాపన్న గురించి లండన్ ఎగ్జిబిషన్‌లో ఆంగ్లేయులు రాసుకునేవరకూ ఆయన చరిత్రను మన పాలకులు పట్టించుకోలేదన్నారు. పాపన్న జయించిన అనేక కోటల వద్ద ఉన్న ఆధారంగా పోలికలు చేసుకున్నారని తెలిపారు. 12 మంది మిత్రులతో కలిసి అన్ని వర్గాలను కలుపుకుని పాపన్న పోరాటం కొనసాగించారని గుర్తుచేశారు. 33 గడీలను జయించారని, ఆయన వస్తున్నారంటే పేదవారు పండుగ చేసుకునే వారని పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ మహనీయుల విగ్రహాల ఏర్పాటు ద్వారా చరిత్రను తెలిపే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పడంతో చరిత్రను సృష్టించాలని లక్ష్యాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. పేదవారి ఆకలి తెలిసిన వ్యక్తిగా ఆ వర్గాల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మంథని, ముత్తారం ఎంపీపీలు ఏగోళపు కమల, అత్తె చంద్రమౌళి, జెడీటీసీ మూల సరోజన, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, గౌడ్ సంఘం నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, మాచిడి సత్యనారాయణతో తదితరులు ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

ధర్మారం(ధర్మపురి): మండలకేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు సాఫ్ట్‌బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీఈటీ కోమురయ్య తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీలలో విద్యాలయానికి చెందిన రాజేశ్వరి, అజీమ్‌కుమార్, ప్రవళిక, నందిని అత్యంత ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈనెల 19, 20, 21 తేదీల్లో వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు జిల్లా తరపున పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ దీనా, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు కీలక భేటీ

▶మొదటిపేజీ తరువాయి

నేను సైతం కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కీలక భేటీ నిర్వహించాలన్న సమాచారం రావడంతో మంత్రితోపాటు పలువురు ప్రజాప్రతినిధులు శుక్రవారం రాత్రే హైదరాబాద్‌కు బయలు దేరారు. శనివారం ఉదయం మంత్రి ఈటల రాజేందర్ ఇంట్లో కేటీఆర్ సహా పూర్వ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు భేటీ అవుతారని తెలిసింది. ఈ సందర్భంగా జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రగతి, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ పథకాల కొనసాగింపు, ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చిస్తారని తెలిసింది. బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తుండగా, వాటి కొనసాగింపులో ప్రజాప్రతినిధుల పాత్రపైనా చర్చించే అవకాశం ఉంది. జిల్లాలో ఇటీవల రాజకీయ పరిణామాలపై మాట్లాడుతారని సమాచారం.

పథకాలపై చర్చ..

మధ్యాహ్నం భోజన విరామం తర్వాత నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావుతో జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రెండోదఫాగా సమావేశం అవుతారని తెలిసింది. తెలంగాణకు జీవనాడిలాంటి ప్రాజెక్టు కాళేశ్వరం, ఆ ప్రాజెక్టు ఆధారంగా మొదలెట్టే ఎస్సారెస్పీ పునరుజ్జీవం తదితర సాగునీటి పథకాలపై చర్చిస్తారు. ఎల్లంపల్లి శ్రీపాద సాగర్, మిడ్‌మానేరు, వరదకాల్వ, ఎస్సారెస్పీ ప్రధాన కాల్వల ఆధునికీకరణ తదితర అంశాలపైనా చర్చించే అవకాశం ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం పనులు, ప్రాజెక్టుల కోసం భూసేకరణ సమస్యలపైనా సమీక్ష జరగనుంది. అలాగే ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న టీఆర్‌ఎస్ పార్టీ సంస్థాగత పదవుల నియామకం, నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఏదేమైనా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు శనివారం రెండు దఫాలుగా సమావేశం అవుతుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

పొమ్మనలేక పొగాకు!

మంథని: ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా ఐదు దశాబ్దాలపాటు పొగాకు పంటకు పెట్టింది పేరుగా ఉన్న తూర్పు డివిజన్‌లో ఇప్పుడా పంటకు ఆదరణ లేక.. రైతన్నల పరిస్థితి దయనీయంగా మారింది. పంట అమ్ముకునేందుకు ఇక్కడినుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా కీసరకు వెళ్లిన రైతులు అక్కడ పలుమార్లు దగా పడడంతో సాగును వదిలి.. లైసెన్స్‌లు అమ్ముకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన ఐటీసీ కంపెనీ.. ఈ ప్రాంతంలో లభించే పొగాకును ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన వేలం కేంద్రం ద్వారా అధిక ధర చెల్లించి చేజిక్కించుకునేది.

పంటలకు అనుకూలంగా ఉండడంతో..

వర్జీనియా పంట వేసిన తొలినాళ్లలో గుంటూరు ప్రాంతానికి చెందినవారు అధికంగా ఈ ప్రాంతానికి వచ్చి వ్యవసాయం చేసేవారు. ఇక్కడి నల్లరేగడి భూములు సారవంతమైనవి కావడంతో వర్జీనియా పొగాకు అధికంగా సాగుచేసి.. మకుటంలేని మహారాజులుగా నిలిచారు. డి.రామానాయుడు తోపాటు దివంగత ఎన్టీఆర్ పెద్దల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర్‌రావు సైతం మంథని నియోజకవర్గంలోని మహదేవపూర్ టుబాకో బోర్డు పరిధిలో వర్జీనియా పొగాకు పండించారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల తోపాటు మహారాష్ట్రలోని అంకీస, ఆసరెల్లి చెందిన ఎంతోమంది రైతులు కూడా ఈ ప్రాంతానికి చేరుకుని వర్జీనియా పొగాకు పండించి.. ఆ రోజుల్లోనే లక్షల రూపాయలు ఆర్జించారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన రెండువేల కుటుంబాలు మహదేవపూర్, కాటారం, చింతకాని, ధన్వాడ, అంబట్‌పల్లి, సూరారం, కొత్తపల్లి ప్రాంతానికి వచ్చి పొగాకు పండించేవారు. కాటారం, కొత్తపల్లి మధ్య మూడు వందల కుటుంబాలు అప్పట్లోనే గృహాలు నిర్మించుకుని దానికి గుంటూరుపల్లి అని నామకరణం చేశాయంటే అప్పుడు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

తగ్గిన ఎగుమతులు

ఇలా ఐదు దశాబ్దాలపాటు ఉగ్రూతలూగిన వర్జీనియా పొగాకు వ్యాపారం చైనా, రష్యా ప్రాంతాలకు క్రమక్రమంగా ఎగుమతులు తగ్గాయి. దేశీయ మార్కెట్లోనూ పంటకు సరిపోను డిమాండ్ లేకపోవడం.. సిగరెట్ల ధరలు కూడా ఏటేటా పెరగడం వంటి కారణాలతో ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేని పరిస్థితి దాపురించింది. మహాముత్తారం మండలం నిమ్మగూడెంలో ఎన్టీఆర్ సమీప బంధువు మల్లికార్జున్‌రావు పొగాకు సాగుచేస్తూ ఉండేవాడు. అటు తర్వాత నక్సలైట్ల భయంతో ఆంధ్రాప్రాంతం వారు వెళ్లిపోగా.. స్థానిక రైతులు ఆ పంటలను కొన్నాళ్లు సాగు చేశారు. ఒకప్పుడు 2,800 వర్జీనియా పొగాకు బ్యారన్లతో తులతూగిన ఈ ప్రాంతం రెండేళ్ల క్రితం వరకు స్థానిక రైతులకు 300 లోపు బ్యారన్లను ఉండేవి. కృష్ణా జిల్లా కీసర మార్కెట్‌లో తెలంగాణ ప్రాంత రైతుల కోసం కేటాయించిన 14వ నంబర్ ప్లాట్‌ఫాంను అక్కడి వ్యాపారులు ఆక్రమించుకుని తెలంగాణ రైతుల పట్ల వివక్ష చూపడంతో రైతులు తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారికి యాభై నుంచి డెబ్బై వేలకు లైసెన్సులను అమ్ముకుని సాగుకు దూరంగా ఉంటున్నారు. 2,800 పొగాకు బ్యారన్లు ఉన్న సమయంలో ఇండియన్ టుబాకో మహదేవపూర్ కేంద్రంగా ఒక ప్రాంతీయ ఉప కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో ఆరుగురు ఫీల్డ్ ఆఫీసర్లు, మరో ఇద్దరు అటెండర్లు పనిచేసేవారు. సాగు విస్తీర్ణం తగ్గి రైతులు సందడి లేకపోవటంతో కార్యాలయాన్ని ఓ చిన్న అద్దె ఇంట్లో నడిపించి అది కూడా మూసేశారు. మార్కెట్ సౌకర్యం కల్పిస్తే పొగాకు సాగుకు ఈ ప్రాంత రైతులు ఇప్పటికీ ఆసక్తిగానే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో రైతులకు తిరిగి లైసెన్సులు జారి చేయించి గిట్టుబాటు దర దొరికేలా చర్యలు తీసుకుంటే సరి.

గిట్టుబాటు ధర లేకనే

గతంలో ఈ ప్రాంతంలో సాగు చేసిన పొగాకుకు చాలా ప్రత్యేకత ఉండేది. పొగాకు కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లగానే వ్యాపారులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేసేది. రానురాను గిట్టుబాటు కూడా అందకుండా పోయింది. అక్కడి వ్యాపారులు, పొగాకు బోర్డు నిర్వాహకులు తెలంగాణ ప్రాంత రైతులని వివక్ష చూపేవారు. ఫలితంగా ఎంత మేలు రకం పొగాకు తీసుకెళ్లినా కొనుగోలు చేసేవారుకాదు. రోజుల తరబడి పొగాకు విక్రయ కేంద్రంలో పడిగాపులు కాయాల్సి వచ్చేది. వారు నిర్ణయించిన ధరకు అమ్మి వచ్చేది. పెట్టుబడులు రాని పరిస్థితి. పొగాకు సాగు అంటేనే విరక్తి కల్గింది. – **రవీందర్‌రావు, చిద్నెపల్లి**

ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టం

- అతిక్రమిస్తే చర్యలు
- రామగుండం ఎంవీఐ రంగారావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు వెల్లడి

జ్యోతినగర్(రామగుండం): గోదావరిఖని, రామగుండంలో ట్రాఫిక్ నిబంధనలను కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఎన్టీపీసీ టెంపరరీ టౌన్‌షిప్‌లోని ఎంవీఐ కార్యాలయంలో మాట్లాడారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పోలీస్ కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ ఆదేశాల మేరకు పాయింట్ల విధానం అమలు చేస్తామని, ఇందుకు కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ సాయంతీసుకుంటామన్నారు. పెనాల్టీ, పాయింట్ల విధానం మొత్తం వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్సు ఆధారంగా జరుగుతుందన్నారు. వాహనాలు అమ్మితే కొన్నవారిపేరున రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. లేకుంటే నిబంధనల ప్రకారం వాహన యజమానిపై పాయింట్ల విధానం నమోదవుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన, నో పార్కింగ్ స్థలంలో వాహనాన్ని నిలిపిన సమయంలో ఆయా ప్రాంతాలో ఉండే సీసీ కెమెరాల ద్వారా నమోదు చేసి చలాన్ పంపిస్తామన్నారు. కాలం చెల్లిన వాహనాలు కనిపిస్తే సీజ్ చేస్తామన్నారు. కార్డన్ సెర్చ్‌లో ధ్రువీకరణ పత్రాలు లేకుంటే చర్యలు తప్పవవన్నారు.

ఉల్లంఘనలు..పాయింట్లు ఇలా..

– ఆటోలో డ్రైవర్ సీటులో అదనంగా ప్రయాణికుల్ని ఎక్కించుకుంటే 1, రవాణా వాహనాల్లో ప్రయాణికుల్ని తరలిస్తే 2, నిర్దేశిత వేగాన్ని మించితే 2, నిర్దేశిత వేగాన్ని మించి గంటకు 40 కిమీ కంటే ఎక్కువ వేగంతో వెళ్తే 3, మద్యం తాగి వాహనం నడిపితే 4, జిగ్‌జాగ్ డ్రైవింగ్/సౌండ్, ఎయిర్ పొల్యూషన్/నోపార్కింగ్ 2, ఇన్సూరెన్స్ లేని వాహనం నడిపితే 2, ప్రమాదకర వస్తువులు తరలిస్తే 2, ప్రమాదం వాటిల్లేలా నడిపితే 2, వాహనం నడుపుతూ చైన్‌స్నాచింగ్, దోపిడీలకు పాల్పడితే 5 పాయింట్లుగా నమోదు చేస్తామన్నారు. పాయింట్లు 12 దాటితే డ్రైవింగ్ లైసెన్స్ ఏడాదిపాటు రద్దు చేస్తామన్నారు.

అంగన్‌వాడీల నిర్వహణపై 'కందుల' ఆగ్రహం

ఎలిగేడు(పెద్దపల్లి): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని స్త్రీ,శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండలకేంద్రంతోపాటు ధూళికట్టలో అంగన్‌వాడీ కేంద్రాలను స్థానిక జెడ్పీటీసీ పడాల తార, ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మితో కలిసి తనిఖీ చేశా రు. పిల్లల సంఖ్య, పౌష్టికాహారం స్టాకు, రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. కేంద్రాల్లో చిన్నారులు లేపోవడం, పౌష్టికాహారం వండకపోవడంతో టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పూర్తిగా నిర్లక్ష్యంగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. కోడి గుడ్లు 50 గ్రాములకుగాను 30గ్రాముల నాణ్యతలేని గుడ్డును అందిస్తున్నారని, దీనిపై అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. ఆమె వెంట ఎలిగేడు సర్పంచ్ మండిగ రాయనర్సయ్య, ధూళికట్ట ఎంపీటీసీ మారం కొమురయ్య తదితరులు ఉన్నారు.

ఉపాధి వేటలో ఆగిన ఊపిరి

గల్ఫ్‌లో గుండెపోటుతో ఇద్దరు మృతి


కుంట స్వామి ఇంటి ముందు నిరసన తెలుపుతున్న కుటుంబసభ్యులు


భార్య, కూతుళ్లతో నర్సయ్య(ఫైల్)

వేములవాడఅర్బన్: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటకు చెందిన పెద్దపల్లి నర్సయ్య(35) గుండెపోటుతో ఈనెల 15న మస్కట్‌లో మరణించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. మస్కట్‌లో ఉన్న మృతుడి బంధువుల సహకారంతో నర్సయ్య మృతదేహం శుక్రవారం స్వగ్రామానికి చేరుకుంది. భూతగాదాలతో నర్సయ్య మరణించాడని పేర్కొంటూ మృతుడి భార్య స్వప్నతోపాటు కుటుంబసభ్యులు, బంధువులు శవపేటికతో కుంట స్వామి ఇంటి ముందు నిరసనకు దిగారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కుటుంబసభ్యులు, బంధువుల కథనం ప్రకారం.. ఉన్న ఊర్లో ఉపాధి లభించక బతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లిన నర్సయ్య నెల రోజుల క్రితం స్వదేశానికి వచ్చాడు. ఓ భూతగాదాలో పంచాయితీలు, పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగి అలసిపోయి ఈనెల 14న మస్కట్‌కు వెళ్లాడు. భూతగాదా అంశం తీవ్రంగా ఆలోచించడంతో మస్కట్‌లో దిగిన ఒక్కరోజుకే 15న గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. ఇందుకు బాధ్యుడైన గ్రామానికి చెందిన కుంట స్వామి ఇంటి ముందు నర్సయ్య శవపేటికతో నిరసన వ్యక్తం చేశారు. మృతుడికి ముగ్గురు కూతుళ్లున్నారు.


శవపేటిక వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

స్వగ్రామం చేరిన మృతదేహం


రాజయ్య(ఫైల్)

పెగడపల్లి(ధర్మపురి): బతుకుదెరువు కోసం దుబాయి వెళ్లిన ఓ వలస జీవి గుండెపోటుతో మృతిచెందగా.. పక్షం రోజులకు శుక్రవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన బూర్గు రాజయ్య(55) 2007లో ఉపాధి కోసం భార్య, ఇద్దరు పిల్లలను వదిలి కంపెనీ వీసాపై దుబాయి వెళ్లాడు. కొన్ని సంవత్సరాలపాటు కంపెనీలో పని చేసిన రాజయ్య ఆ తరువాత కంపెనీలో పనికి తగ్గ వేతనం లేక కంపెనీ నుంచి బయటకు వచ్చి కల్లివెల్లి అయ్యాడు. అక్కడ దొరికినచోట పని చేసుకుంటున్న రాజయ్య ఈనెల 2న గుండెపోటుకు గురయ్యాడు. తోటి కార్మికులు ఆసుపత్రికి తరలించేలోపే మృతిచెందాడు. మృతదేహం శవపేటికలో రావడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య లక్ష్మి, కూతురు మమత, కుమారుడు శ్రీకాంత్ ఉన్నారు. నంచర్ల విండో చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

ఎంఆర్ టీకాతో విద్యార్థినికి అస్వస్థత


చిన్నారిని పరామర్శిస్తున్న శివ

మల్యాల(చొప్పదండి): మల్యాల మండలకేంద్రంలోని తూర్పువాడకు చెందిన విద్యార్థిని శరణ్య మీజిల్స్, రుబెల్లా టీకా వికటించడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. శరణ్య ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికల పాఠశాలలో ఏడోతరగతి చదువుతోంది. ఎంఆర్ టీకాలు గురువారం పాఠశాలలో ప్రారంభించివేశారు. ఈక్రమంలో శుక్రవారం జ్వరం రావడంతో స్థా నిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. శరణ్యను పరీక్షించిన డాక్టర్ అరుణ్‌కుమార్ జగిత్యాలకు పంపించారు. జగిత్యాల నుంచి నీలోఫర్ ఆస్పత్రికి తరలిం చారు. సర్పంచ్ నేళ్ల అరుణ, రాజేశ్వర్‌రెడ్డి శరణ్యను పరామర్శించారు.

బాలికకు పరామర్శ

జగిత్యాల/జగిత్యాలటౌన్: జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శరణ్యను వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కట్ట శివకుమార్ పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులను ఓదార్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయన కోరారు.

శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో చోరీ


చోరీకి గురైన హుండీ ఇదే..

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి పొత్కపల్లి గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. గుడి పక్కన ఉన్న తాళంచెవితో తలుపులు తెరచి లోనికి ప్రవేశించారు. హుండీ తాళం పగలగొట్టి రూ.2వేలు, ఎల్లమ్మ విగ్రహంపై ఉన్న 4గ్రాముల బంగారం, రెండు జతల పుస్తెలు, 4 తులాల పట్టగొలుసులను దొంగిలించారు. పోలీస్‌స్టేషన్‌కు కూతవేటులో దొంగతనం జరగడం గమనార్హం. పొత్కపల్లి ఇన్‌చార్జి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి జైలు

గోదావరిఖని(రామగుండం): అప్పు ఇచ్చిన వ్యక్తికి చెల్లని చెక్కు ఇచ్చి మోసానికి పాల్పడిన నిందితుడికి ఆరు నెలల జైలుశిక్ష విధిస్తూ వరంగల్ ఆరో అదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్ వీణనాగేశ్వర్‌రావు రువారం తీర్పునిచ్చారు. గోదావరిఖనికి చెందిన సంసాని యుగేందర్, గోపాలపురానికి చెందిన జంగ కృష్ణమోహన్ వద్ద రూ.14లక్షలను అప్పుగా తీసుకున్నాడు. గడువు తీరాక డబ్బులు తిరిగి ఇవ్వమని అడగడంతో అనేక పర్యాయాలు తన చుట్టూ తిప్పుకొని చివరకు 2012లో రూ.14లక్షలకు చెక్కు రాసి ఇచ్చాడు. ఆ చెక్కును బాధితుడు బ్యాంకులో సమర్పించగా.. అకౌంట్‌లో డబ్బులు లేవని బ్యాంక్ అధికారులు తిప్పి పంపించారు. కృష్ణమోహన్ కోర్టులో కేసు వేశాడు. న్యాయస్థానం యుగేందర్ కావాలనే మోసానికి పాల్పడ్డాడని భావించి జైలుశిక్ష విధించింది. అప్పు మొత్తం చెల్లించాలని తీర్పు చెప్పింది.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పది మందిపై కేసు

ముస్తాబాద్(సిరిసిల్ల): మద్యం తాగి వాహనాలు నడిపిన పది మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ముస్తాబాద్‌లో గురు, శుక్రవారాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో కేసులు నమోదు చేశామన్నారు. వాహనాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

పది రోజుల జైలు

పెద్దపల్లి: మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం పెద్దపల్లి కోర్టు తీర్పునిచ్చిందని ట్రాఫిక్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన పైడి దుర్గారావు లారీ నడుపుతూ పెద్దపల్లి మీదుగా వెళ్తున్న సమయంలో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా.. మద్యం తాగినట్లు నిర్ధారించామన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరచడంతో.. న్యాయస్థానం పది రోజులు జైలు శిక్షతోపాటు రూ.500 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. నాలుగు రోజుల క్రితం న్యాయస్థానం మరో లారీ డ్రైవర్‌కు డ్రంకెన్‌డ్రైవ్ కేసులో పది రోజుల జైలు శిక్ష విధించింది.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లికి చెందిన వేముల పెద్ద గంగయ్య ఇల్లు శుక్రవారం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. తెల్లవారుజామున టీ పెట్టుకోడానికి పొయ్యిని వెలిగించగా.. మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. బాధిత కుటుంబానికి స్థానిక టీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. రూ.3వేలు అందించారు. గంగయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందేలా చూస్తామని, రేకులు ఇప్పిస్తామన్నారు. సర్పంచ్ నాజీం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొండ రమేశ్, తీగల ప్రకాశ్, ల్యాగల శ్రీనివాస్‌రెడ్డి, పందిర్ల గణపతిగౌడ్, కొండ దేవయ్య పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

వెల్గటూరు(ధర్మపురి): వెల్గటూరు మండలకేంద్రంలోని కోటిలింగాల కమాన్ వద్ద శుక్రవారం ఆటో బోల్తా పడగా.. డ్రైవర్ అడ్డగట్ల రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. వెల్గటూరు నుంచి కోటిలింగాల గ్రామానికి వెళ్తుండగా అదుపు తప్పి ఆటో కాలువలో బోల్తా పడింది. ఆటో.. డ్రైవర్‌పై పడగా.. సమీపంలో ఉన్న యువకులు వచ్చి ఆటోను పైకి లేపడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. వెంటనే జగిత్యాల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారని బంధువులు తెలిపారు.

కొండచిలువ కలకలం


కొండచిలువ

కరీంనగర్‌రూరల్: కరీంనగర్ మండలం చెర్లభూత్కూర్‌లో శుక్రవారం కొండచిలువ కలకలం సృష్టించింది. గ్రామ శివారులోని పెద్ద చెరువులో చేపలు పట్టేందుకు మత్స్య కార్మికులు అమర్చిన వలలో కొండచిలువ చిక్కింది. మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి అక్కడికి చేరుకుని అటవీ శాఖాధికారులకు సమాచారమిచ్చినా స్పందించలేదు. స్థానిక యువకుల సాయంతో కొండచిలువను సంచిలో వేసి కాల్వ శ్రీరాంపూర్ శివారులోని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

సారంగాపూర్(జగిత్యాల): సారంగాపూర్ మండలకేంద్రంలో చెట్లపెల్లి ఎల్లయ్య(70) అనే వృద్ధుడు గురువారం అర్ధరాత్రి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రణధీర్‌కుమార్ కథనం ప్రకారం.. ఎల్లయ్య భార్య చాలా సంవత్సరాల క్రితం మృతిచెందింది. అప్పటి నుంచి ముగ్గురు కుమారుల వద్ద ఉంటున్నాడు. వారికి వ్యవసాయంలో చేదోడువాదోడుగా ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య చనిపోయినప్పటినుంచి మానసికంగా కుంగిపోయాడు. జీవితంపై విరక్తితో అర్ధరాత్రి ఇంటి నుంచి తన పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నాడు. తెల్లరేసరికి ఎల్లయ్య ఇంటి వద్ద మంచంలో లేకపోవడంతో కుటుంబసభ్యులు పొలం వద్దకు వెళ్లి చూశారు. పోలీసులకు సమాచారమందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. ఎల్లయ్య మొదటి కుమారుడు బాపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కోడలు వేధింపులు భరించలేక బలవన్మరణం


అక్కెమ్మ మృతదేహం

బోయినపల్లి(చొప్పదండి): కోడలు వేధింపులు తాళలేక ఓ అత్త వ్యవసాయ బావిలో దూకి బలవన్మరణం పొందింది. హెడ్‌కానిస్టేబుల్ బుచ్చినాయుడు కథనం ప్రకారం.. బోయినపల్లి మండలం విలాసాగర్‌కు చెందిన అమరకొండ అక్కెమ్మ(60), ఎల్లయ్య అనే దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురున్నారు. అందరికీ వివాహమైంది. పెద్ద కుమారుడు.. భార్య గర్భవతిగా ఉండగా చనిపోయాడు. అనంతరం అతడి భార్య సైతం చనిపోయింది. అక్కెమ్మ–ఎల్లయ్య దంపతులు చిన్న కుమారుడు శ్రీనివాస్, కోడలు లక్ష్మి వద్ద ఉంటున్నారు. కొద్ది రోజుల క్రితం అక్కెమ్మ మెడలో పసుపు తాడు మాత్రమే ఉంది.. తనకు బంగారు పుస్తెల తాడు కావాలని కోరింది. దీంతో కోడలితో గొడవలు జరిగాయి. కోడలు వేధింపులు భరించలేక అక్కెమ్మ మానకొండూర్‌లో ఉండే తన సోదరుడు కనుకయ్య వద్దకు పది రోజుల క్రితం వెళ్లింది. కనుకయ్య ఈనెల 15న అక్కెమ్మను విలాసాగర్ తీసుకొచ్చి కలిసి ఉండాలని సర్ది చెప్పి వెళ్లిపోయాడు. 17న అక్కెమ్మను లక్ష్మి దూషించింది. దీంతో అక్కెమ్మ తమ వ్యవసాయ బావిలో గురువారం సాయంత్రం దూకింది. శుక్రవారం ఉదయం బావిలో శవం తేలింది. కనుకయ్య ఫిర్యాదు మేరకు లక్ష్మిపై కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామానికి చెందిన కర్రె సమత అనే వివాహిత అదృశ్యమైనట్లు ఇన్‌చార్జి ఎస్సై దేవేందర్ శుక్రవారం తెలిపారు. గురువారం ఇంట్లో నుంచి వెళ్లిన సమత తిరిగి రాకపోవడంతో భర్త సదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కళాశాలలో ఘటనపై డీఎస్పీ ఆరా..!

ధర్మపురి: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన ఘటనపై శుక్రవారం డీఎస్పీ కరుణాకర్ ఆరా తీశారు. ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థుల తల వెంట్రుకలు అధ్యాపకులు కత్తిరించారని పత్రికల్లో వచ్చిన కథనాలపై శుక్రవారం డీఎస్పీ విచారించారు. ధర్మపురి పోలీస్‌స్టేషన్లో సీఐ శ్రీనివాస్‌ను ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత విద్యార్థులను స్టేషన్‌కు రప్పించి ప్రశ్నించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛత్తీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.0°/24.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో శక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

గదుల వివరాలు

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి సన్నిధిలో శుక్రవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	31	750
నందీశ్వర సాధారణ	41	350
రాజేశ్వరపురం ఏసీ	04	750
రాజేశ్వరపురం సాధారణ	02	350
లక్ష్మీగణపతి	34	250
పార్వతీపురం స్పెషల్	35	500
పార్వతీపురం సాధారణ	40	200
శివపురం	30	150
శంకరపురం	20	50

పులిహోరా, లడ్డూ ప్రసాదం, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.



– వేములవాడ:

చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



Padi-Panta

పోషకాలే పైరుకు బలం

జగిత్యాల అగ్రికల్చర్: మొక్కలకు గాలి, నీటితోపాటు మొక్క ధృడంగా ఉండేందుకు పోషకాలు అవసరం. ఈ నేపథ్యంలో మొక్కకు ఎలాంటి పోషకాలు అవసరం, ఏ పోషకం ఎలా పనిచేస్తుందో పొలాస వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉపేందర్ వివరించారు.



డాక్టర్ ఉపేందర్

మొక్కలకు 16 పోషకాలు అవసరం..

మొక్కలకు అధిక మోతాదులో అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కార్బన్, ఆక్సిజన్, ఉదజని, గంధకాన్ని స్థూల పోషకాలు అంటారు. ఇందులో కార్బన్, ఆక్సిజన్, ఉదజని ప్రకృతి సిద్ధంగా లభించే గాలి, నీటి ద్వారా మొక్కలకు అందుతాయి. మొక్కలకు అత్యంత అవసరమయ్యే నత్రజని, భాస్వరం, పోటాషియంను ప్రథమ శ్రేణి పోషకపదార్థాలు అంటారు. ఇవి భూమి నుంచి మొక్కకు లభిస్తాయి. కానీ పంటలు వేసిన కొద్దీ భూమిలో ఇవి తగ్గిపోతాయి. అందుకే పంటలు వేసిన భూమిలో ఈ లోటును భర్తీచేసేందుకు రసాయన ఎరువులు సేంద్రియ ఎరువులు వేయాల్సి ఉంటుంది. కాల్షియం, గంధకం, మెగ్నీషియంను ద్వితియ శ్రేణి పోషాకాలు అంటారు. ఇవి మొక్కకు ప్రథమశ్రేణి పోషకాల కంటే తక్కువ పరిమాణంలో అవసరమవుతాయి. ఇవి కూడా భూమి నుంచే చాల వరకు లభిస్తాయి. అవసరమైనప్పుడు ఎరువులు వేసి మొక్కలకు అందించవచ్చు. ఇదిగాక మొక్కలకు తక్కువ మోతాదులో అవసరమయ్యే జింక్, ఇనుము, రాగి, మాంగనీస్, బోరాన్, మాలిబ్డినం, క్లోరిన్‌ను సూక్ష్మపోషకాలు అంటారు. వీటికి తోడు సోడియం, సిలికాన్, కొబాల్ట్ పోషకాలు అవసరమని శాస్త్రవేత్తలు తేల్చారు.

నత్రజని లక్షణాలు..

మొక్కలలో కణజాలం పెంచేందుకు ఉపయోగపడుతుంది. మొక్కలలో అమినో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. మొక్కలలో మాంసకత్తుల శాతాన్ని పెంచుతుంది. మొక్కలకు ముదురు పచ్చదనాన్ని కలిగిస్తుంది. మొక్కలు త్వరగా, ఏపుగా పెరిగేందుకు తోడ్పడుతుంది. భాస్వరం, పోటాషియం కంటే నత్రజని వినియోగం ఎక్కువగా ఉంటుంది. నత్రజనిని అధికంగా వాడటం వల్ల మొక్కలు ఏపుగా పెరిగి భూమి మీద పడిపోతుంటాయి. చీడపీడలకు గురవుతుంటాయి. వరి లాంటి ధాన్యపు పైర్లలో గింజకంటే గడ్డిశాతం ఎక్కువగా వస్తుంది. పంటకాలం పెరుగుతుంటుంది.

భాస్వరం లక్షణాలు..

మొక్కలకు శక్తినిచ్చే ఏటీపీ అనే పదార్థం తయారీకీ ఉపయోగపడుతుంది. మొక్క వేర్లు బలంగా ఉండటానికి తోడ్పడుతుంది. త్వరగా పూతకు, కోతకు వస్తుంది. గింజ బరువు, నాణ్యత పెరుగుతాయి. చిరుధాన్యపు పైర్లు ఎక్కవ పిలకలు తొడిగేలా చేస్తుంది.

పోటాషియం లక్షణాలు



జింక్ పోషక లోపంతో పెరుగని వరి పంట

మొక్కలకు వేడి, చలి, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే శక్తి ఇస్తుంది. పంట పెరుగుదలకు కావాల్సిన జీవన ప్రక్రియలలో, కిరణజన్య సంయోగ క్రియలో ప్రాముఖ్యత కలిగిన 60 ఎంజైములను ఉత్తేజపరుస్తుంది. చీడపీడలు, రోగాలు ఎక్కువగా సోకకుండా పంటలు తట్టుకునేలా చేస్తుంది.

కాల్షియం పోషకం లక్షణాలు..

మొక్కలలో పిండి పదార్థాలను చక్కెరగా మార్చడానికి ఉపయోగపడుతుంది. మొక్కల వేరుకొనలు, కాండం కొనలు అభివృద్ధికి చాలా అవసరం. వేరుశెనగ పంటలో గింజ బాగా ఊరటానికి అవసరం.

మెగ్నీషియం లక్షణాలు..

మొక్కలలో పిండిపదార్థం తయారీకి ఇది చాల అవసరం. మొక్కలలో ఆకుపచ్చని పదార్థం తయారీకి ఉపయోగపడుతుంది. స్థిరీకరించిన నత్రజనిని నిలుపుకునేందుకు ఇది ఎంతో అవసరం.

గంధకం లక్షణం..

ఆకులలో పత్రపూరిత రేణువులు తయారు కావడానికి గంధకం ఎంతో అవసరం. ఎంజైములను ప్రేరిపించడంలోనూ, గ్లూకోసైడ్స్ తయారీలోనూ, ఉల్లిపాయ, నూనెలలో ఘటునకు గంధకం అవసరం.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

హలో సాక్షి..
పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9398746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606



విద్యార్థుల ఆకలి కేకలు

• రూ.2.30లక్షల విద్యుత్ బకాయిలు • మూడేళ్లుగా కరెంటు బిల్లు చెల్లించని వైనం • స్పందించిన ఇన్‌చార్జి కలెక్టర్

పెద్దపల్లిఅర్బన్: సర్కార్ బడుల్లో విద్యార్థుల చేరడం లేదంటూ బడులను మూసివేసే చర్యలకు పాల్పడుతున్న ప్రభుత్వం..విద్యార్థులతో కళకళలాడుతున్న పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతోంది. జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం జరిగిన సంఘటన ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు. దీంతో శుక్రవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండలేదు. 700 మంది విద్యార్థులు ఆకలితో అలమటించారు. మూడేళ్లుగా విద్యుత్ బిల్లులు చెల్లించకపోవటంతో దాదాపు రూ.2.30లక్షల విద్యుత్ బకాయిలు పేరుకుపోయాయి. పలుమార్లు పాఠశాలకు నోటీసులు ఇచ్చిన విద్యుత్‌శాఖ అధికారులు చేసేదేమీ లేక 20రోజుల క్రితమే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దీంతో నీటికొరత ఏర్పడింది. అప్పటి నుంచి బయట నుంచి ట్యాంకర్‌ద్వారా తెప్పించి భోజన ఏర్పాట్లు చేయించారు. శుక్రవారం హెచ్‌ఎం సెలవులో ఉండడంతో నీరు లేక వంట చేయలేదు. దీంతో విద్యార్థులు ఆకలికి తాళలేక కొందరు హోటల్‌కు వెళ్లి తినాల్సి వచ్చింది.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

కడుపుమంటతో కలెక్టర్ వద్దకు..

పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండకపోవడంతో విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఖాళీ ప్లేట్లను చూపుతూ నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల ధర్నాతో ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టారు. స్థానిక హాస్టల్‌లో విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

రూ.లక్ష మంజూరు

రూ.లక్ష రూపాయలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఈవోను తీవ్రంగా మందలించారు. అనంతరం విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.

హాస్టల్‌కు వెళ్లినా భోజనం ఉండదు



నేను ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నా. స్కూల్‌కి మూడు కిలోమీటర్ల దూరంలో హాస్టల్ ఉంది. భోజనం లేకపోవడంతో ఇబ్బందిగా ఉంది. హాస్టల్‌కు వెళ్లినా భోజనం ఉండదు. సార్లు కూడా ఏమీ చెప్పడం లేదు.

– శివకుమార్, హాస్టల్ విద్యార్థి

ఆలయానికి వెళ్లే దారి అధ్వానం



గర్రెపల్లి: సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే దారి అధ్వానంగా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారులో ఇటుక బట్టీలు ఉండడంతో నిర్వాహకులు నల్లమట్టిపోయడంతో వర్షానికి రోడ్డంతా బురదమయమైంది. బాగు చేయాలని భక్తులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

న్యూస్ బాక్స్

పోరాటాలు ఉధృతం చేస్తాం

సుల్తానాబాద్: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బూషణవేని రమేష్‌గౌడ్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కల్వల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడుతూ సుందిళ్లలో రైతులను థర్డ్‌డిగ్రీ ఉపయోగించిన ఎస్‌ఐపై చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. మాజీ మంత్రి శ్రీధర్ బాబును విమర్శించే అర్హత మంథని ఎమ్మెల్యే పుట్టమధుకు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్‌కు లేదన్నారు. సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యం రమేశ్‌గౌడ్, నాయకులు పొన్నం చంద్రయ్యగౌడ్, అమీనోద్దీన్, ఎస్సీ రాజన్నగౌడ్, రఫీక్ ఖాన్, అన్వేష్ ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

జూలపల్లి: మండలంలోని వడ్కాపూర్ గ్రామానికి చెందిన గొరవేని రజిత ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ రూ.16 వేల సీఎం సహాయనిధి డబ్బులు మంజూరు చేయించి ఆ చెక్కును శుక్రవారం ఆమెకు అందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, నాయకులు పల్లె రాములు, కన్నం రమేశ్, నాడెం మల్లారెడ్డి, అమరగాని చంద్రమోగిగౌడ్, మడ్లపెల్లి శ్రీనివాస్, మడ్డి శ్రీనివాస్, పర్శరాములుగౌడ్, బొంగాని శ్రీనివాస్ తదితరులున్నారు.

సమాజసేవ అలవర్చుకోవాలి

జూలపల్లి: విద్యార్థులకు సమాజసేవ చేయడం చిన్ననాటి నుండే అలవర్చుకోవాలని సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య అన్నారు. మండలకేంద్రంలోని న్యూ బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు రంగాపూర్‌లోని విష్ణు అనాథ బాలల సంస్థకు రూ.10,135లు విరాళాన్ని సర్పంచ్ చేతుల మీదుగా శుక్రవారం అందించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పాటకుల అనిల్, సత్యనారాయణసింగ్, కరస్పాండెంట్ కొండ ప్రసాద్, హెచ్‌ఎం కొండ సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కాల్వశ్రీరాంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీలను ఎమ్మెల్యే ప్రారంభించి క్రీడాకారులైన విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సారయ్యగౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, సర్పంచులు సతీష్, శంకరయ్య, ఎంఈవో కుమారస్వామి, హెచ్‌ఎం పద్మ, నాయకులు మనోహర్ రావు, శ్రీనివాస్, అనిల్, కుమార్, రాజేందర్, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

25లోపు రుబెల్లా టీకా తీసుకోవాలి

సుల్తానాబాద్: ఈనెల25లోపు రుబెల్లా టీకాను విద్యార్థులు వేయించుకోవాలని డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంతోపాటు పూసాల,కాట్నపల్లి, చిన్న కల్వల, రేగడిమద్దికుంట, కనుకుల గ్రామాల్లో రుబెల్లా మీజిల్స్‌ను వైద్య సిబ్బంది వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ సరస్వతి, సర్పంచ్‌లు లంక శంకర్, పాలసునిత, రాజకొమురయ్య, బాపన్న, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఉన్నారు.

అర్హులను ఎన్ఐవోఎస్ పరీక్ష రాయించాలి

ఎలిగేడు: మండలంలోని పది గ్రామాల్లో సాక్షరభారత్ కేంద్రాల్లో చదువుకుంటున్న వయోజనులైన అభ్యాసకులు, అర్హులైన వారందరిని ఎన్ఐవోఎస్ పరీక్ష రాయించాలని ఎంపీడీవో ఇన్‌చార్జి వేణుగోపాల్‌రావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లకు ఎన్ఐవోఎస్ పరీక్షల నిర్వహణపై సమావేశం జరిగింది. ఎంపీడీవో వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ ఈనెల20న మండలంలోని ఆయాగ్రామాల్లో ఎన్ఐవోఎస్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మండలం నుంచి కనీసం 100 మందిని పరీక్ష రాయించేందుకు టార్గెట్‌గా ఉందన్నారు. సాక్షరభారత్ మండలకోఆర్డినేటర్ వంగ శ్రీధర్, 20 మంది గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ట్రాన్స్‌ఫార్మర్లతో ఇబ్బందులు

పెద్దపల్లి పట్టణంలోని రాజీవ్‌రహదారిపై ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కమాన్ నుంచి శాంతినగర్ వరకు సుమారు 10 వరకు ట్రాన్స్‌ఫార్మర్లను రోడ్డుమీదనే ఉంచడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది.



– చొప్పరి సంపత్, పెద్దపల్లి

దోమలు నివారించండి

పట్టణంలో పారిశుధ్యం పట్ల నగర పంచాయతీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. వర్షపు నీరంతా రోడ్లపై ఎక్కడికక్కడే నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉండడంతో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి. ప్రతీరోజు ఫాగింగ్ నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.



– దొడ్డుపల్లి జగదీశ్, సాగర్‌రోడ్

‘కేశోరాం’కు జాతీయ భద్రత అవార్డు



రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న శివనాగేశ్వరరావు

పాలకుర్తి(రామగుండం): పాలకుర్తి మండలం బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీకి అరుదైన ఘనత దక్కింది. భద్రత విభాగంలో కేశోరాం తీసుకున్న చర్యలకు 2014 సంవత్సరానికి జాతీయ భద్రత అవార్డు లభించింది. కేశోరాం ఫ్యాక్టరీ మైన్స్‌లో ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా ఉత్పత్తిని కొనసాగించి కార్మికుల రక్షణకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను గుర్తించిన కేంద్ర గనులు, భూగర్భశాఖ సిఫారసు మేరకు అవార్డు దక్కినట్లు అధికారులు వెల్లడించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్లాంట్ హెడ్ శివనాగేశ్వరరావుకు ఈ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో కేంద్ర, కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు.

అడ్డుగోడలు బద్దలుగొడుతం

స్థానికంగా సాగునీళ్లివ్వాల్సిందే

- పొలాలకు వెళ్లకుండా ప్రహరీ
- నైజాం తరహాలో దౌర్జన్యం
- నీళ్లివ్వకపోతే ఆందోళన ఉధృతం
- శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మక్కాన్‌సింగ్

సాక్షి, పెద్దపల్లి :


ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల మిగులు భూములకు నీళ్లివ్వకుండా.. రైతులు పొలాలకు వెళ్లకుండా ఉన్న అడ్డుగోడలను బద్దలుగొడుదామని శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. స్థానికంగా సాగునీళ్లిచ్చేంత వరకూ రైతాంగానికి అండగా పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే తాను ఆమరణ నిరాహారదీక్ష చేపడుతానని, చలో అసెంబ్లీకైనా సిద్ధమేనన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల మిగులు భూములకు సాగునీళ్లివ్వాలనే డిమాండ్‌తో మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారంతో ముగిసింది. వేలాదిగా రైతులు, యువకులు వెంటరాగా పెద్దపల్లికి వచ్చిన ఆయన.. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్.ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలోనే నియోజకవర్గంలోని ప్రతిఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన తరువాతే బయటకు నీళ్లపోతాయనే నిర్ణయం జరిగిందన్నారు. అప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే.. వెంకటస్వామితో కలిసి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. స్పందించిన వైఎస్ఆర్ అప్పటి మంత్రి పొన్నాల లక్ష్మయ్య, అధికారులను ఎల్లంపల్లికి పంపించారని, అధికారులు సర్వే చేసి, బండల వాగు వద్ద ప్రాజెక్ట్, బుగ్గ వద్ద ఎస్సారెస్పీ కెనాల్ వద్ద చెక్‌డ్యాంతో గ్రావిటి ద్వారా పైనున్న గ్రామాలకు నీళ్లు ఇవ్వాలని ప్రణాళిక రూపొందించారని గుర్తుచేశారు. సుమారు రూ.80 కోట్లతో డీపీఆర్ చేయాలని ఆదేశించారని, వైఎస్ఆర్ ఆకస్మిక మరణంతో ఈ ప్రాజెక్ట్‌ను ఎవరూ పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం ఇతర జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరును ఎల్లంపల్లి నుంచి తరలిస్తున్నారన్నారు. స్వయంగా ఎరవెల్లిలోని సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌లోని పొలాలకు ఎల్లంపల్లి నీళ్లు పోతున్నాయన్నారు. కాని అతితక్కువకు రూ.1.50లక్షలకు భూములు ఇచ్చిన రైతుల మిగులు భూములకు మాత్రం నీళ్లు రావడం లేదన్నారు. సీఎం కేసీఆర్ నీళ్లు, నియామకాలు అంటున్నా.. తమ పొలాలు కనీసం తడవడం లేదన్నారు. అలాగే పంప్‌హౌస్ నిర్మాణం చేపట్టి, రైతులు పొలాలకు వెళ్లకుండా అడ్డుగా ప్రహరీ నిర్మించారన్నారు. నైజాం పాలన తరహాలో దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ చొరవ తీసుకుని ఆ గోడలు బద్దలు కొట్టాలని కోరారు. నిర్వాసితులు పదేళ్లుగా తిరుగుతున్నా పూర్తిస్థాయిలో ఆర్‌అండ్ ఆర్ పరిహారం అందలేదన్నారు. 3,200 మందికి రూ.2 లక్షల చొప్పున తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అక్కడ జరిగే ప్రాజెక్ట్ నిర్మాణపనుల్లో స్థానికులకు ప్రాధాన్యత నివ్వాలని, ఉపాధి కల్పించాలన్నారు.

పాదయాత్ర సక్సెస్

జలసాధన పేరుతో యువనేత మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది. గురువారం ఉదయం రామగుండం మండలం ఎల్లంపల్లి వద్ద ప్రారంభమైన రాజ్‌ఠాకూర్ పాదయాత్ర ముర్మూరు, అంతర్గాం, బ్రాహ్మణపల్లి, ఆకెనపల్లి,ఎగ్లాస్‌పూర్, విస్సంపేట, పొట్యాల, మద్దిర్యాల, కుక్కలగూడూరు, పుట్నూరు, రామారావుపల్లి, ఈసాల తక్కళ్లపల్లి, పాలకుర్తి మీదుగా బసంత్‌నగర్ వరకు 35 కిలోమీటర్ల మేర సాగి, శుక్రవారంతో ముగిసింది. ఆయా గ్రామాలకు చెందిన దాదాపు పదివేలమంది రైతులు,యువకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాదయాత్రలో భాగస్వాములు కావడం విశేషం. పక్కనే ప్రాజెక్ట్ ఉన్నా ఒక్క పంటతోనే కాలం వెళ్లదీస్తున్న తమ కోసం మక్కాన్‌సింగ్ పాదయాత్ర చేపట్టడంతో అధికార యంత్రాంగంలో కదలిక వస్తుందని రైతాంగం ఎదురుచూస్తోంది.

ప్రపంచ రాఫెల్లింగ్ పోటీలకు రమేశ్

- కోనరావుపేట యువకుడికి దక్కిన అరుదైన అవకాశం
- సన్మానించిన గ్రామస్తులు





రాక్ క్లైంబింగ్ చేస్తున్న రమేశ్, ఆదిలాబాద్‌లో రాఫెల్లింగ్ చేస్తూ..



రమేశ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్

కోనరావుపేట (వేములవాడ): కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నిరూపిస్తున్నాడు ఓ యువకుడు. మారుమూల గ్రామానికి చెందిన యువకుడు జాతీయ, అంతర్జాతీయ జలక్రీడా పోటీల్లో విజయం సాధించి ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మారుమూల కోనరావుపేటకు చెందిన యువకుడిని పలువురు అభినందిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన బాద బాలమణి–రాజు దంపతులు గత కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. రాజు ప్రైవేట్ ఏటీఎంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. బాలమణి గృహిణి. వీరి కుమారుడు రమేశ్ రాఫెల్లింగ్, రాక్‌క్లైంబింగ్, జుమేరింగ్, రివర్ క్రాసింగ్, ఫ్లెయింగ్ ఫాక్స్ తదితర జలక్రీడల్లో శిక్షణ పొందాడు. రాష్ట్రస్థాయి, ప్రీవరల్డ్‌కప్ పోటీల్లో పాల్గొని వరల్డ్‌కప్ పోటీలకు ఎంపికయ్యాడు.

చిన్నప్పటినుంచి సాహసక్రీడలపై ఆసక్తి..

కోనరావుపేటకు చెందిన బాద నరేశ్‌కు చిన్నప్పటి నుంచి సాహసక్రీడలపై ఆసక్తి ఉండడంతో సికింద్రాబాద్‌లోని అడ్వెంచర్స్ క్లబ్ ఆఫ్ తెలంగాణలో రాక్ క్లైంబింగ్, రాఫెల్లింగ్, జుమారింగ్‌లో 2016లో శిక్షణ పొందాడు. ఆదిలాబాద్‌లోని వాటర్‌ఫాల్ జలపాతంలో జరిగిన రాష్ట్రసాయి పోటీల్లో పాల్గొని బౌండరింగ్, లీడ్ విభాగాల్లో పాల్గొని మూడో ర్యాంక్ సాధించాడు. 2016 అక్టోబర్‌లో ఆదిలాబాద్‌లో ప్రీవరల్డ్‌కప్‌లో నార్మల్, బ్లైండ్ ఫోల్డ్, రాపెల్లింగ్ పోటీల్లో పాల్గొని రెండో స్థానాన్ని సాధించాడు.

వరల్డ్‌కప్ పోటీలకు ఎంపిక

నవంబర్ 10–14 వరకు అరకులోయ ప్రపంచస్థాయి జలక్రీడా పోటీలు నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రెండో ర్యాంకు సాధించిన రమేశ్‌ను ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపిక చే శారు. అరకులో జరిగే పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఎంపికయ్యాడు. ప్రపంచస్థాయి పోటీలకు ఎంపికై న రమేశ్‌ను సర్పంచ్ సుమలత, వార్డుసభ్యులు, నాయకులు మనోజ్‌కుమార్, శంకర్, నిత్యానందం సన్మానించారు.

పెద్దపల్లి, కరీంనగర్‌కు సీఎస్సార్ చేయూత

- పెద్దపల్లిలో హరితహారానికి రూ.77.5 లక్షలు
- కరీంనగర్ జిల్లా స్కూల్ ఫర్నిచర్స్‌కు రూ.50 లక్షల సహకారం



మంత్రి ఈటలకు చెక్కు అందిస్తున్న అధికారి రమేశ్

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం సంస్థ సామాజిక సేవ (సీఎస్సార్)లో తమవంతు బాధ్యతగా పెద్దపల్లి, కరీంనగర్‌జిల్లాలకు సహకారం అందిస్తూ చెక్కులను అందించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా హరితహారంలో తమవంతు బాధ్యతగా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి రూ.77.5 లక్షల చెక్కును, కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల ఫర్నీచర్ కొనుగోలుకు మంత్రి ఈటల రాజేందర్‌కు రూ.50 లక్షల చెక్కును ఎన్టీపీసీ రామగుండం ఏజీఎం హెచ్‌ఆర్ రమేశ్, సీఎస్సార్ అధికారి జీవన్‌రాజు అందించారు. కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పెద్దపల్లి జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణమాచారి, ఆర్డీవో అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు ఇళ్లు

- రూ.1.50 లక్షలు మంజూరు
- అర్హులందరికీ లబ్ధి
- నూతనంగా ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం



బీడీ కార్మికులు

జగిత్యాల: పేద కుటుంబాలకు చెందిన బీడీ కార్మికులకు ఇళ్లు నిర్మించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రవేశపెట్టింది. గతంలో బీడీ కార్మికులు ఇళ్లు నిర్మించుకుంటే రూ.45 వేలు మంజూరు చేసే వారు. కానీ ఇవి ఎటూ చాలక కార్మికులు ఆసక్తి చూపక పోవడంతో కేంద్ర కార్మిక శాఖ నిధులను రూ.1.50 లక్షలకు పెంచుతూ మంజూరు చేసింది. దీంతో బీడీ కార్మికులకు కొంత మేర లబ్ధి చేకూరనుంది. జగిత్యాల జిల్లాలో సుమారు 75 వేల మంది బీడీ కార్మికులు ఉన్నారు. వీరిలో అనేక మంది అద్దె ఇళ్లు, గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం వారి కోసం 'ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్కీం' నూతన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో బీడీ కార్మికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

అవగాహన కల్పించడంలో విఫలం..

అధికారులు మాత్రం బీడీ కార్మికులకు ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ పథకం ఉన్నట్లు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారు. ఈ పథకం గురించి పెద్దగా ప్రచారం లేకపోవడంతో దరఖాస్తులు తక్కువగా వస్తున్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కార్మిక శాఖ కార్యాలయంలో ఇప్పటి వరకు 140 మాత్రమే వచ్చాయి. బీడీ కార్మికుల ఆస్పత్రిలో, మెట్‌పల్లి, కోరుట్ల, కార్యాలయాల్లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చు.

అర్హతలివే...

- బీడీ కార్మికురాలికి ఇంటి స్థలం కలిగి ఉండాలి.
- భర్త పేరున ఉంటే కార్మికురాలి పేరు మీదకు ట్రాన్స్‌ఫర్ చేయాలి.
- అలాగే బీడీ కార్మికురాలు పీఎఫ్ తప్పకుండా కలిగి ఉండాలి.
- బీడీ కార్మికురాలుకు ఎలాంటి ఇల్లు ఉండకూడదు. నో హౌస్ సర్టిఫికెట్‌ను పొందుపర్చాలి.
- రూ.లక్షలోపు ఆదాయం కలిగి ఉండాలి.
- ఇంజినీర్‌తో ప్లానింగ్ తీయించుకోవాలి. ప్లానింగ్‌కు సంబంధించిన జిరాక్స్‌ను పొందుపర్చాలి.
- ఆధార్‌కార్డు జిరాక్స్ అందజేయాలి.
- బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ జతపర్చాలి.
- కులం సర్టిఫికెట్‌ను జతపర్చాలి.
- భూమికి సంబంధించి ఈసీ సర్టిఫికెట్ జతచేయాలి.
- అలాగే స్థలం ఎంత ఉందో దానికి సంబంధించిన డాక్యుమెంట్లను పొందుపర్చాలి.

బీడీ కార్మికులకు సంబంధించిన వివరాలను దరఖాస్తు ఫారంలో నింపి వీటన్నింటినీ జతపర్చి కార్యాలయంలో అందజేయాలి. అనంతరం వారు హైదరాబాద్‌లోని మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి పంపిస్తారు. నేరుగా వారికే డబ్బులు అకౌంట్‌లో జమ అవుతాయి. అధికారులు పూర్తి వివరాలతో ఉంటేనే దరఖాస్తులు స్వీకరించనున్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వ కార్మిక సంక్షేమ శాఖ ఆదేశాల ప్రకారం బీడీ కార్మికులు సొంత ఇళ్ల నిర్మాణాల కోసం రూ.1.50 లక్షలు సబ్సిడీపై అందజేస్తుంది. ఇళ్లులేని బీడీ కార్మికులు అర్హులు. కార్మికులు బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రిని సంప్రదించవచ్చు. వివరాల కోసం 9949462613 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

–రామయ్య, బీడీ కార్మిక ఆస్పత్రి వైద్యాధికారి

పంచాయతీరాజ్ శాఖతో సంబంధం లేదు



జెడ్పీసీఈవో పద్మజారాణికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెట్‌పల్లిరూరల్: జిల్లా పరిషత్ మంజూరు చేసిన పనులకు బిల్లులు చెల్లించడంలో జరుగుతున్న ఆలస్యంలో తమకు పంచాయతీరాజ్ శాఖతో సంబంధం లేదని జెడ్పీసీఈవో పద్మజారాణి తెలిపారు. శుక్రవారం రాత్రి మెట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడారు. రూ. 5 లక్షలలోపు అభివృద్ధి పనులు చేసిన వారికి కూడా బిల్లుల మంజూరులో విపరీతమైన జాప్యం జరుగుతుందని ఆమె దృష్టికి తీసుకెళ్లగా, పై విధంగా చెప్పారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంపీడీవోలందరికీ, సిబ్బందికి ఉన్న సీయూజీ (క్లోజ్డ్ యూజర్స్ గ్రూప్) సెల్‌ఫోన్‌ల బిల్లులు నెలకు కనిష్ఠంగా రూ.625లు చెల్లిస్తున్నారని, గత 6 నెలల నుంచి అన్ని సెల్‌ఫోన్‌ల నెట్‌వర్క్‌లు అన్‌లిమిటెడ్ కాల్స్, డేటాను కేవలం రూ.350 లోపే ఉందని, కానీ జెడ్పీ పరిధిలోని సెల్‌ఫోన్‌ల బిల్లుల వల్ల ఇప్పటికే నష్టపోయిందని ప్రశ్నించగా, ఈ విషయం తన దృష్టికి రాలేదని, ఈ బిల్లులను స్థానిక మండల పరిషత్‌లే చెల్లిస్తాయన్నారు. మండల పరిషత్‌ల తనిఖీలు ముఖ్యంగా 2008 నుంచి 2015 ఆర్థిక సంవత్సరాలలో జరిగిన బీఆర్‌జీఎఫ్ నిధుల నుంచి ఖర్చు కాగా మిగిలిన డబ్బులను తిరిగి రాబట్టుకుని, కేంద్ర ప్రభుత్వానికి పంపించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పోటీ పరీక్షలకు 'నిన్నటి నేపథ్యం–రేపటి సంకల్పం'

- ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు

టవర్‌సర్కిల్ (కరీంనగర్): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు 'నిన్నటి నేపథ్యం–రేపటి సంకల్పం' బుక్స్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ముఖ్య ప్రణాళికా అధికారి సుబ్బారావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక ముఖచిత్రం, 2017 బంగారు తెలంగాణ దిశగా 'నిన్నటి నేపథ్యం –రేపటి సంకల్పం' బుక్స్‌ను ప్రణాళికశాఖ ద్వారా ప్రచురించిందని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ఇటీవల ప్లానింగ్‌బోర్డు వైస్‌చైర్మన్ ఎస్.నిరంజన్‌రెడ్డి రిలీజ్ చేశారని, ఇందులో రాష్ట్రానికి సంబంధించిన సెక్టార్‌వైజ్‌గా ఆర్థిక విశ్లేషణలు ఉన్నాయని వివరించారు. ఈ పుస్తకం ధర రూ.150గా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పుస్తకాలు కావాలనుకునే వారు ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాలయం, కరీంనగర్‌లోని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో సంప్రదించాలని సూచించారు.

హమాలీల సమస్యలు పరిష్కరించాలి

టవర్‌సర్కిల్: ఐఎంఎఫ్‌ఎల్ డిపోలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గుండు తిరుపతి ఆధ్వర్యంలో హమాలీలు శుక్రవారం కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని, ఏపీలో ఇస్తున్న విధంగానే తెలంగాణలో కూడా హమాలీలకు 2 జతల యూనిఫాం, ప్రమాద బీమా సౌకర్యం రూ.6 లక్షలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీవరేజ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీలను నాల్గో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రైవేటు గోదాములు స్థానంలో ప్రభుత్వ గోదాములను నిర్మించాలని, కొత్తగా ఏర్పాటు చేసే డిపోలలో బయటి వ్యక్తుల జోక్యం ఉండకుండా పాత కార్మికులనే నియమించాలని కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ, జనశ్రీ బీమా పథకం, బోనస్, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు మంజూరుచేయాలని పేర్కొన్నారు.

20న అక్షరాస్యత పరీక్ష

సప్తగిరికాలనీ(కరీంనగర్): నేషనల్ లిటరసీ మిషన్(ఎన్ఎల్ఎం) న్యూఢిల్లీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్‌స్కూల్ (ఎన్ఐవోఎస్) ఆధ్వర్యంలో 15వ రౌండ్ ఎన్ఐవోఎస్ అక్షరాస్యత పరీక్ష ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు వయోజన విద్య ఉపసంచాలకు ఎం.జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బడి మధ్యలో మానేసిన వారు, గత ఎన్ఐవోఎస్ పరీక్షల్లో సీ గ్రేడ్ వచ్చిన వారికి జాతీయస్థాయిలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 10 వేల టార్గెట్ కేటాయించగా, ప్రస్తుత అక్షరాస్యత కార్యక్రమంలో నమోదైన అభ్యాసకులందరితోపాటు గత ఐదు దశలలోని సీ గ్రేడ్ వారితో పరీక్ష రాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈ పరీక్ష 1022 గ్రామపంచాయతీలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

పాపన్న ఆశయ సాధనకు కృషి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న



పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

సైదాపూర్(హుజూరాబాద్): సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించి బహుజనుల క్షేమం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర సర్వాయి పాపన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలర్ సత్తన్న కోరారు. పాపన్న 367వ జయంతి వేడుకలు సంఘం డివిజన్ అధ్యక్షుడు పైడిపల్లి రవీందర్‌గౌడ్ అధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సదర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలర్ సత్తన్న మాట్లాడుతూ.. మొఘల్ సామ్రాజ్య వాదులను ఎదురించి బహుజనులను రక్షించేందుకే పాపన్న రాజయ్యాడని కొనియాడారు. పెత్తందార్లను, దోపిడీదారులను ఎదురించి బహుజనులకు అండగా నిలిచాడని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని బీసీ వర్గాలు ముందుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పెంటయ్య, సంపునూరి మల్లేశంగౌడ్, జిల్లా అధ్యక్షుడు కోడూరి పర్శరాంగౌడ్, పంజాల రాంశంకర్‌గౌడ్, జెడ్పీటీసీ బిల్లా వెంకటరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, మునిగంటి స్వామి, మాచర్ల రమేశ్‌గౌడ్, అమృత్‌సింగ్, లక్ష్మీనారాయణ, గోపగోని నవీన్, బొమ్మగాని రాజు, పోలు ప్రవీణ్, మండల జంపయ్య, పర్శరాములు, సర్దార్ పాల్గొన్నారు.

కొండగట్టులో కంపు.. కంపు



సెక్యూరిటీ గేట్ ఎదుట నీటిమడుగు



తాగునీటి ట్యాంక్ వద్ద మురికినీరు..



మురుగు నీటి పక్కనే భక్తుల నిద్ర



ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం

కొండగట్టు(చొప్పదండి): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో పారిశుధ్యం లోపించి కంపుకొడుతోంది. ఈగలు, దోమలు, పందులు స్వైరవిహారం చేస్తుండడంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. అంజన్న దర్శనానికి వచ్చే దుర్వాసన భరించలేకపోతున్నారు. వారం రోజులుగా పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈగలు, దోమలు పెరిగాయని అంటున్నారు. అంజన్న సన్నిధిలో రాత్రి నిద్రపోవడం కూడా కష్టంగా ఉందని పేర్కొంటున్నారు. ఆలయ అధికారులు ఇప్పటికైనా స్పందించి భక్తుల ఇబ్బందులు తొలగించాలని, పారిశుధ్యం మెరుగు పర్చాలని కోరుతున్నారు.

భళారే చిత్రం



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూప చిత్రాలు..

ఫొటోగ్రఫీని శ్వాసిస్తున్న సిరిసిల్ల శేఖర్..



సిరిసిల్లకు చెందిన ఫొటోగ్రాఫర్ మేర్గు చంద్రశేఖర్ ఫొటో గ్రఫీనే జీవితంగా ముందుకు సాగుతున్నారు. సిరిసిల్లలో సిగ్మా ఫొటో స్టూడియో ఏర్పాటు చేశారు. 1995లో రాష్ట్ర ఫొటోగ్రఫీ అకాడమీ నిర్వహించిన పోటీల్లో తొలిసారిగా శేఖర్ అవార్డు పొందారు. 1996లో చండీగడ్‌లో నిర్వహించిన పోటీల్లో కాంస్య పతకం సాధించారు. 1997లో రాష్ట్ర స్థాయి అవార్డు ఇలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతూ 2000 సంవత్సరంలో కోల్‌కతాలో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. 2007లో దక్షిణాఫ్రికా పర్యాటక గిరిజనశాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిలా ఆర్ట్ ఆఫ్ ఫొటోగ్రఫీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో శేఖర్ తీసిన ‘హార్ట్‌స్మైల్’ బంగారు పతకం సాధించింది. ఈ పోటీలకు 90,256 ఫొటోలను ప్రపంచ వ్యాప్తంగా పంపించగా.. ఫైనల్‌కు 912 ఫొటోలు చేరాయి. ఇందులో సిరిసిల్లకు చెందిన మేర్గు చంద్రశేఖర్ తీసిన ఫొటోకు బంగారు పతకం లభించింది. 2008, 2010, 2011లోను శేఖర్ తీసిన ఫొటోలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి.

సెల్ఫీ.. జమానా

పెద్ద పెద్ద కెమెరాలు కనుమరుగవుతున్నాయి. అంతా ఇప్పుడు సెల్ఫీ మాయ. కళ్ల ముందు జరిగే సంఘటనను సెల్ఫీలో బంధిస్తూ.. సామాజిక మాధ్యమానికి అందిస్తున్నారు. పీఎం నరేంద్రమోదీ నుంచి మారుమూల పల్లెలోని సామాన్యుడి వరకు స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్నారు. ఇప్పుడు ఫొటోగ్రఫీ సామాన్యుడి చేతిలో అస్త్రమైంది.

ప్రకృతి మిత్రుడు రవి



కోరుట్ల: ప్రకృతి రమణీయత.. గ్రామీణ జీవన విధానాన్ని కెమెరాలో బంధించి ఉత్తమ అవార్డులతో ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన తోకల రవి. డిగ్రీ పూర్తిచేసిన తర్వాత 2003 నుంచి 2007 వరకు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూలో ఫొటోగ్రఫీలో డిప్లొమా పూర్తి చేశాడు. చిన్ననాటి నుంచి గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగిన రవి పల్లె జీవనాన్ని ఫొటోల ద్వారా చూపడంలో దిట్ట. చదువుకునే రోజుల్లోనే పలు ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్నాడు. 2005లో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ నుంచి బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాడు. 2007లో బెస్ట్ పోర్ట్‌పోలియో అవార్డు సాధించాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 2011లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు గెలుచుకున్నాడు. ఇటీవల నిర్వహించిన హరిత హారం కార్యక్రమంపై అవగాహన కోసం ఫొటోలు తీసి పలువురి ప్రశంసలు పొందాడు.

‘ముత్యాల’ చిత్రాలు..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పాలోజి చక్రి, పాలోజి శ్రీనివాస్ 23 ఏళ్ల క్రితం ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి రాచర్ల గొల్లపల్లిలో స్టూడియో ఏర్పాటు చేశారు. ఒడిశా, విశాఖపట్నం అరకులోయలో పర్యటించి నిత్య జీవన దృశ్యాలను తన కెమెరాలో బంధించాడు. ఫలితంగా 1998లో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఎన్నో ప్రశంసలు, రివార్డులు అందుకున్నాడు. అలాగే పాలోజీ సోదరులు కూడా 23 ఏళ్లక్రితం స్థానికంగా ఫొటో స్టూడియోను ఏర్పాటుచేసి ఎన్నో అద్భుతమైన ఫొటోలు తీసి పలుసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. నిత్యం తమ కళ్లముందు కదలాడే ఎన్నో బతుకు చిత్రాలను కెమెరాలో బంధించి అవార్డులు గెలుచుకున్నారు.

సాధించిన అవార్డులు..

- 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి
- 2016లో జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.
- 2015లో సిరిసిల్ల డివిజన్‌స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.







సాక్షి
శనివారం | ఆగస్టు | 19 | 2017
8 & 9

ఫొటో ఎవరికైనా ఓ తియ్యని జ్ఞాపకం.. కళ్లు మూసి తెరిచే లోగా కనుమరుగయ్యే దృశ్యాన్ని శాశ్వతం చేస్తుంది. ప్రస్తుతాన్ని భవిష్యత్తుకు సజీవసాక్ష్యంగా కళ్ల ముందు నిలుపుతుంది. రంగురంగుల అందాలను, అందమైన ప్రకృతిని, సువిశాల ప్రపంచాన్ని తన కంటిచూపుతో నిక్షిప్తం చేస్తూ ఛాయాచిత్రం ఆవిష్కరిస్తుంది. ఫొటో చిత్రకళకు సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే చిత్రాలు శాశ్వతమవుతాయి. సృష్టి అందాలను సునిశితంగా గమనిస్తూ వెలుగునీడలను పదిలపరిచే కెమెరా లోకమిది.. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాలాన్ని కట్టిపడేసి కళ్ల ముందు నిలిపే చిత్రాలపై స్పెషల్ స్టోరీ..

‘అద్భుత’ చిత్రాలు..!

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనికి చెందిన సిగిరి ప్రతాపరెడ్డి అద్భుతమైన చిత్రాలు తీస్తున్నాడు. 1984లో ఫొటోగ్రఫీని జీవన వృత్తిగా మలుచుకున్నాడు. ఇప్పటి వరకు పాపికొండలు, ఒడిశా, అరకు, ముంబాయ్, ఢిల్లీలో అద్భుతమైన ఫొటోలు చిత్రీకరించారు. ఇంటర్ వరకు చదివిన ప్రతాపరెడ్డి, ఒకేషనల్‌లో కడప జిల్లాలోని కాకతీయ ఫార్మసీ కాలేజీలో ‘డి–ఫార్మసీ’ పూర్తి చేశాడు. వెడ్డింగ్, ఆర్ట్, ఫ్యాషన్, విల్డ్ లైఫ్, న్యాచురల్, గిరిజనుల జీవనశైలిపై అనేక చిత్రాలను తన కెమెరాలో బంధించాడు. తన ప్రతిభను దాచుకోకుండా 30 మంది యువకులకు ఉచితంగా కెమెరా వినియోగంపై శిక్షణ ఇచ్చాడు.

‘చైల్డ్ లేబర్’ చిత్రానికి అవార్డు...

2015–16లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించింది. సిగిరి ప్రతాప్‌రెడ్డి ‘చైల్డ్ లేబర్’ అనే కాన్సెప్ట్‌కు కాళేశ్వరంలో భక్తులు విడిచిన చెప్పుల జతలకు కాపలాకాస్తున్న ఓ చిన్నారిని తన కెమెరాలో చిత్రీకించి ఫొటోగ్రఫీ పోటీలకు పంపించగా తృతీయ బహుమతి గెలుచుకుంది.

కాలాన్ని కట్టిపడేస్తుంది

ఒక చిత్రం.. వెయ్యి భావాలు స్ఫురింపజేస్తుంది

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ డే

వెలుగు నీడల జ్ఞాపకం.. ఫొటో

సిరిసిల్ల: మోనాలిసా చిత్రాన్ని గీసినపుడు అది తరతరాల తరువాత కూడా కోట్లాది మంది మనసుల్ని దోచుకుంటుందని లియోనార్డోవిన్సీ ఊహించి ఉండకపోవచ్చు. సిల్వర్ అయోడైడ్‌తో దృశ్యానికి శాశ్వత రూపమిచ్చిన తన కళ ప్రపంచ వ్యాప్తంగా సామాన్యులకు చేరువవుతుందని డాగోరే అంచనా వేయకపోవచ్చు. జనజీవనంతో పెనవేసుకున్న ఫొటోగ్రఫీ ప్రియుల మనసుల్ని దోకుంటున్నాయి. ఫొటోగ్రఫీకి సంబంధించి విప్లవాత్మక మార్పు 1839, ఆగస్టు 19న చోటు చేసుకుంది.

ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌జేఎం డాగోరే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని శాశ్వతం చేయవచ్చని నిరూపించాడు. ఛాయా చిత్రాలకు ఇదే తొలిఅడుగు. డాగోరే సృష్టించిన చిత్రమే నేటి ఫొటో. అప్పటి నుంచి ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ డేగా జరుపుకుంటున్నారు. డాగోరే కంటే ముందు జోసెఫ్ నీస్‌ఫర్ దృశ్యాన్ని బంధించడం కోసం విశేష కృషి చేసినా దానిని శాశ్వతం చేయడానికి 8 గంటలు పట్టింది. డాగేరో మాత్రం అరగంటలో ఈ ప్రక్రియ పూర్తి చేసి ఫ్రాన్స్ సైన్స్ అకాడమీకి సమర్పించాడు. ఆ రోజే ఫొటోకు సంబంధించి రాజముద్ర పడింది. 1839లో ఫ్రాన్స్ నుంచి ఇంగ్లాండ్‌కు చేరిన ఫొటోగ్రఫీ అదే సంవత్సరం భారతదేశానికి పరిచయమైంది. 1889లో జార్జిఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు. మీరు క్లిక్ చేయండి మిగిలిన పని మేం చేస్తాం అంటూ ఫొటోగ్రఫీని జనంలోకి తెచ్చాడు.

కరీంనగర్ ఫొటోగ్రాఫర్ల ప్రతిభ..

కరీంనగర్‌లో మొదటి ఫొటోస్టూడియో 1940లో నెలకొల్పారు. ప్రతిష్టాత్మకమైన ఫెలోషిఫ్ ఆఫ్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ (ఇంగ్లాండ్) సాధించిన ఏకైక వ్యక్తి జిల్లాకు చెందిన ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ బండి రాజన్‌బాబు. కోరుట్లకు చెందిన రాజన్‌బాబు ఫొటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఆయన 1987లో నగ్న చిత్రాలపై థీసిస్ సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి రాజన్‌బాబు ఎందరికో ఈ కళపై ఆసక్తి పెంపొందించారు. జగిత్యాలకు చెందిన అల్లె శ్రీకాంత్, కోరుట్లకు చెందిన బండి వెంకటరమణ, కరీంనగర్‌కు చెందిన బాబురెడ్డి, వేణు, రాజు, సంపత్‌కుమార్, వాసు, గంగాధర్, సదానందం, ఆత్మారాం, జగిత్యాలకు చెందిన రామ్మోహన్, సతీశ్, సిరిసిల్లలో ఎంసీ.శేఖర్, బోడ రవీందర్, కోడం దేవేందర్, కోరుట్లకు చెందిన నాగరాజు, రాజేశం, శేఖర్, మహేందర్, మారుతి, మెట్‌పల్లి రాము, మల్యాల శ్రీను, ఎల్లారెడ్డిపేటకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ఫొటోగ్రఫీకి సృజనాత్మకతను జోడించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందారు. రాజన్‌బాబు 2011, ఆగస్టు 24న మృతిచెందారు.



నాణ్యమైన పనిముట్లు తెప్పించాలి

ఆర్జీ–1 జీఎంకు టీబీజీకేఎస్ వినతి

గోదావరిఖని(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని గనులు, ఓపెన్‌కాస్ట్‌లు, డిపార్ట్‌మెంట్లలో నాణ్యమైన పనిముట్లు తెప్పించి ఇవ్వాలని టీబీజీకేఎస్ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు ఆరెల్లి పోచం కోరారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గనుల్లో సపోర్ట్‌మెన్లు, కోల్‌కట్టర్లు డ్రిల్ రాడ్లు, డ్రిల్ బిట్లు నాసి రకం వాడుతున్నారని, వాటినే రీకండిషన్ చేస్తూ తిరిగి వాడాలని కార్మికులకు ఇస్తున్నందున రాడ్స్, బిట్లు విరిగిపోతున్నాయన్నారు. ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీలకు ఆపరేటర్స్ కూర్చుండే సీట్లు విరిగిపోయాయని, వాటిని మార్చాలని, ఆయిల్ లీకేజీ కాకుండా ఓవర్ రింగ్‌లు, వాటికి సంబంధించిన సేఫ్టీ ఫీచర్స్ ఉండేలా చూడాలని కోరారు. అండర్‌గ్రౌండ్‌లలో ఉన్న సంప్ పంప్‌లు, పంపులకు సంబంధించిన స్పేర్ వాచర్స్, నట్లు, బోలోట్లు, బేరింగ్‌లు వాటికి సంబంధించిన మెటీరియల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, డిపర్లరింగ్ డిస్ట్రిక్‌లలో స్టోవింగ్‌కు వాడుతున్న మేదరి కంకతడకలు, బ్రడిస్‌క్లాత్ నాణ్యతతో కూడిన వాటిని సరిపడా


జీఎంకు వినతిపత్రం ఇస్తున్న టీబీజీకెఎస్ నాయకులు

తెప్పించాలన్నారు. గంగానగర్ బ్రిడ్జి నుంచి జీడీకే–1వ గని మీదుగా 11వ గని మూలమలుపు వరకు స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని, వాటికి మరమ్మతులు చేయించాలన్నారు. మేడిపల్లి ఓసీపీకి వెళ్లే దారిలో గంగానగర్ బ్రిడ్జి నుంచి లైటింగ్ ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్స్ వేయాలన్నారు. డంపర్లకు ఏసీలు, వాటికి సంబంధించిన స్పేర్ మెటీరియల్స్ తెప్పించాలని, అండర్‌గ్రౌండ్ గనుల్లో డిప్లరింగ్ డిస్ట్రిక్టలలో వాడుతున్న ఇసుకకు బదులుగా బూడిదను వాడుతున్నారని, దీంతో అందులో ఉన్న కెమికల్స్ నీళ్లలో కలిసిపోవడంతో అదే నీటిని తాగునీరుగా వాడుతున్నారని, దీంతో కార్మికులు అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని వివరించారు. గోదావరి నీటిని ఆర్జీ–1లో ఉన్న అన్ని గనుల లోపలికి సరఫరా చేయాలన్నారు. కాలనీలకు విడుదల చేస్తున్న అండర్‌గ్రౌండ్ నుంచి వచ్చేనీరు గోదావరి నుంచి వచ్చే నీళ్లు రెండు కలిపి కంపెనీ క్వార్టర్లలో కార్మికులు నివసించే కాలనీలకు సరఫరా చేస్తున్నారని, అండర్‌గ్రౌండ్ నుంచి సరఫరా చేస్తున్న నీటిని నిలిపివేసి గోదావరి నీటిని సరిపోయే విధగా సరఫరా చేయాలని కోరారు. పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు గండ్ర దామోదర్‌రావు, ఏలేశ్వరం సత్యనారాయణ, పుట్ట రమేశ్, బేబి శ్రీనివాస్, నాయిని శంకర్, పోలుదాసరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికవాడల్లో దుర్గంధం


జీఎం కాలనీలో క్వార్టర్ల ముందు చెత్తతో నిండిన ప్రాంతం

గోదావరిఖని(రామగుండం): అసలే వర్షాకాలం...అపై చెత్త పేరుకుపోతుండడంతో సింగరేణి కార్మిక వాడల్లో దుర్గంధం వెదజల్లుతోంది. సింగరేణి కార్మికులు నివసించే జీఎం కాలనీ, జవహర్‌నగర్, విఠల్‌నగర్, రమేశ్‌నగర్, హనుమాన్‌నగర్, విద్యానగర్, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లోని క్వార్టర్ల వద్ద పెద్దఎత్తున చెత్త పేరుకుపోతోంది. వర్షాకాలంలో పేరుకున్న చెత్త వద్ద పందులు సంచరిస్తుండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు చెత్తతో దుర్వాసన వ్యాపించి దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. ఇదిలా ఉండగా ఆర్జీ–1 జీఎం కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న జీఎం కాలనీలోని క్వార్టర్ల ముందున్న ఖాళీ ప్రదేశంలో గుడిసె ప్రాంతవాసులు చెత్తను పోస్తున్నారు. అయితే ఈ చెత్తను ఎత్తివేయాలని క్వార్టర్లలో నివసించే స్థానికులు సింగరేణి సివిల్ అధికారులకు, 11వ డివిజన్ కార్పొరేటర్‌కు అనేక మార్లు విన్నవించినా వారి నుంచి స్పందన లభించడం లేదు. ఇప్పటికైనా కార్మిక సంక్షేమంపై చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నామని ప్రకటించుకుంటున్న సింగరేణి యాజమాన్యం క్వార్టర్ల ముందుగల చెత్తను తొలగించే ఏర్పాట్లుచేయాలని కార్మికులు, వారి కుటుంబాలు కోరుతున్నాయి.

కార్మికులకు పదోన్నతులు కల్పించాలి

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో భూగర్భంలో ఏడాది 190 రోజులు, ఉపరితలంలో 240 రోజులు పనిచేసిన కార్మికులకు పదోన్నతులు కల్పించాలని హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. సింగరేణిలో సుమారు ఐదు వేలమంది కార్మికులు పదోన్నతులు లభించక నష్టపోతున్నారన్నారు. సంస్థపై ఆర్థిక భారం పడుతుందనే ఉద్దేశంతోనే పదోన్నతులు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వహిస్తోందన్నారు. చదువుకున్న జనరల్ మజ్దూర్ కార్మికులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, వారికి అలవెన్స్‌లు, ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఆర్జీ–1 ఏరియాలో అనారోగ్యంతో ఇబ్బందిపడే కార్మికులు, వారి కుటుంబాల కోసం ఏర్పాటుచేసిన క్వార్టర్ల కౌన్సెలింగ్‌ను రద్దుచేయాలని టీబీజీకెఎస్ యూనియన్ యాజమాన్యానికి లేఖ రాసిందని, వెంటనే లేఖను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మికులకు క్వార్టర్లు కేటాయించాలని కోరితే లేవంటున్న యాజమాన్యం.. ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులకు మాత్రం కార్పొరేట్ నుంచి అనుమతి లేకుండానే కేటాయిస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ఇలా పవర్‌హౌస్‌కాలనీలో ఎన్–23 క్వార్టర్ కేటాయించారని, అలాగే బస్టాండ్ కాలనీలో ఎస్‌టీ 2–219 క్వార్టర్‌ను జీడీకె 5వ గనికి చెందిన మొగిలి అనే జనరల్ మజ్దూరు కార్మికుడికి కౌన్సిలింగ్‌లో కేటాయించగా.. దానిని పోలీస్‌విభాగానికి చెందిన ఓ ఆర్ఎస్ఐ ఆక్రమించుకున్నారని, ఈ విషయంపై ఆందోళన చేపడితే క్వార్టర్‌ను ఖాళీ చేయించారన్నారు. కార్పొరేట్ అనుమతి లేకుండా తిరిగి శారదానగర్‌లోని ఎస్‌సీ2–99 క్వార్టర్‌ను ఇచ్చారన్నారు. అయితే కార్మికులు, వారి కుటుంబాలు నివసించే శారదానగర్ కాలనీలో పోలీసులకు క్వార్టర్లు కేటాయించడం సరైంది కాదని, వెంటనే ఆ కేటాయింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కాటిక శ్రీనివాస్, తాటి రాజయ్య, గాజుల వెంకటస్వామి, దుర్గాప్రసాద్, ఆర్.చంద్రశేఖర్, మోహన్, ఎస్‌కె చాంద్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపునకు నిర్ణయం

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు తెలంగాణ మల్టీకాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ప్రెస్‌భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచేందుకు రాష్ట్ర హోంశాఖ మంత్రి, హెచ్ఎంఎస్ అధ్యక్షుడు నాయిని నర్సింహారెడ్డి సింగరేణి డైరెక్టర్(పా)తో మాట్లాడినట్లు పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో జీఓ జారీ కానుందన్నారు. పెంచిన వేతనం జనవరి 19, 2017 నుంచి వర్తిస్తుందన్నారు. బిల్డింగ్ నిర్మాణం కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2లక్షల నుంచి రూ.6లక్షలు ప్రమాద బీమా పెంచినట్లు పేర్కొన్నారు. కాలు, చెయ్యి కోల్పోతే రూ. 50వేల నుంచి రూ.2లక్షలు అందించేలా ఒప్పందం జరిగిందన్నారు. సమావేశంలో నాయకులు కరీంబేగ్, ఇంద్రసేనా, శ్రీనివాస్, కనకయ్య, కొమురయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ పక్వాడాలో నెంబర్‌వన్‌గా నిలవాలి

- ఆర్జీ–2 జీఎం విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): స్వచ్ఛ్‌పక్వాడాలో ఆర్జీ–2 ఏరియా నంబర్‌వన్‌గా నిలవాలని జీఎం విజయబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్‌లోని అధికారులు, పాఠశాల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని ఆర్జీ–2లో విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్‌లు, గనులు, ఇతర కార్యాలయాలు, కార్మికవాడలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. ఈనెల 21న కాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రతను పరిశీలించేందుకు 23, 24తేదీల్లో కార్పొరేట్ కార్యాలయం నుంచి ప్రత్యేక కమిటి ఇక్కడకు రానున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఓటూ జీఎం రవీందర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, సివిల్ డీజీ ఎం రామకృష్ణ, ఏజెంట్ నాగేశ్వర్‌రావు, పీఓ రమేశ్, ఏఎస్‌వో కరుణాకర్, గనుల మేనేజర్లు నర్సింగరావు, వెంకటయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

క్యాడర్ స్కీం అమలు చేయాలి

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలోని ఏరియా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న పారా మెడికల్ సిబ్బందికి క్యాడర్ స్కీం అమలు చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పి.నాగరాజు డిమాండ్ చేశారు. సింగరేణిలో ఈ–1 పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తూ యాజమాన్యం సర్క్యూల్ జారీచేసిందని, దీనిలో ఏ–1లో ఉన్న ఫోర్‌మెన్, ఓవర్‌మెన్, సివిల్ సప్లై, ఈడీపీ అసిస్టెంట్, ఆఫీస్ సూపరింటెండెంట్‌తో పాటు మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో మ్యాట్రిన్ పోస్టును మాత్రమే ఇచ్చారన్నారు. మిగతా పారా మెడికల్ స్టాఫ్ అయిన ఎక్స్‌రే, ల్యాబ్, ఫార్మసీ, రిసెప్షనిస్ట్, ఫిజియోథెరపిస్ట్‌లకు కూడా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్యాడర్ స్కీం కోల్ ఇండియాలో అమలవుతోందని, కానీ సింగరేణిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో టీబీజీకేఎస్ నాయకుల ఒప్పంద లోపంతో ప్రమోషన్ ఇస్తే అదనపు ఇంక్రిమెంట్ ఇవ్వకుండా ఉన్న ఇంక్రిమెంట్ ఒకటి పోతుందని, దీంతో పారామెడికల్ సిబ్బందికి అన్యాయం జరుగుతుందన్నారు.

ఎదురులేని యోధుడు సర్వాయి పాపన్న

జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లిరూరల్: దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాజుల నిరంకుశపాలన కొనసాగిందని, వారి అరాచకాలను ఎదుర్కొనేందుకు అనేక కులాల నుంచి పోరాటయోధులు పుట్టుకొచ్చారని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్‌లో శుక్రవారం కౌండిన్య సర్వాయి పాపన్న జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడసంఘం ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని, గీత కార్మికుల సొసైటీలకు ఐదెకరాల స్థలాన్ని కేటాయించాలని పలువురు వక్తలు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీలు సందనవేన సునిత, గోపగాని సారయ్య, జిల్లా అధ్యక్షుడు బాలసాని ఈశ్వర్, నాయకులు వెంకటేశం, వేముల రామ్మూర్తి, శ్రీనివాస్, మర్కు లక్ష్మణ్ పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

బీజేపీ కృషితోనే వేతనాల పెంపు

గోదావరిఖని (రామగుండం): బీజేపీ కృషితోనే సింగరేణి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచారని పార్టీ జిల్లా అధ్యక్షుడు కాసిపేట లింగయ్య, బల్మూరి అమరేందర్‌రావు, రావుల రాజేందర్, జక్కుల నరహరి, మూకిరి రాజు, గోగుల రవీందర్‌రెడ్డి, సాదుల రాంబాబు, మారం వెంకటేశ్ శుక్రవారం తెలిపారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడంతో కేంద్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ ఆవుల గోవర్ధన్ సింగరేణిలో పనిచేస్తున్న అన్ని ఏరియాల కార్మికులను కలిసి వారి పనివివరాలు, జీతం వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఈ వివరాలను కార్మిక మంత్రి దత్తాత్రేయకు తెలియజేశారని, దీంతో మంత్రి సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఈనెల చివరి వరకు ఉత్తర్వులు జారీ చేయాలని చెప్పడంతో శుక్రవారం ఉత్తర్వులు జారీచేసినట్లు వారు వివరించారు. ప్రతి కార్మికుడికి రోజుకు రూ.49, నెలకు రూ.1400 వరకు అదనంగా లబ్ధిపొందనున్నారని వారు వివరించారు. ఇందుకు కృషిచేసిన కేంద్ర మంత్రి దత్తాత్రేయకు, కనీస వేతనాల చైర్మన్ ఆవుల గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


జేఏసీ పోరాటాల ఫలితంగానే ....

సింగరేణిలో జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు చేసిన పోరాటాల ఫలితంగానే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం వేతనాలు పెంచుతూ సర్క్యూలర్ విడుదల చేసిందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాయిబాబు, పి.మధు, ఎస్‌సీఈయూ రాష్ట్ర అధ్యక్షుడు టి.రాజారెడ్డి, కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి తెలిపారు. వేతనాల అమలు కోసం ఈ నెల 14న హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కార్యాలయం వద్ద ఎనిమిది గంటల పాటు ముట్టడించామన్నారు. సంఘాలకు అతీతంగా ఐక్యంగా పోరాడిన కాంట్రాక్టు కార్మికులకు అభినందనలు తెలిపారు.

హెచ్ఎంఎస్ కార్యాలయంలో సమావేశం...

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ కృషితోనే ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంచుతూ యాజమాన్యం జీవో జారీ చేసిందని యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా శాశ్వత పనిస్థలాలలో సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి జీతభత్యాలు ఇవ్వాలని హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో అనేక నిరసనలు, ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్పందించిన యాజమాన్యం కేంద్ర ప్రభుత్వ జీఓను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అంబటి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు పెద్దంపేట శ్రీనివాస్, సుంకరి సంతోష్, గండ్రేటి శ్రీనివాస్, జి.ఈశ్వర్, చంటి, జుమ్మిడి అశోక్, ఆనంద్‌కుమార్, కె.తిరుపతి, జి.రమేష్, జె.శంకర్, బి.సంపత్, ఆర్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా, చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిరగిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root
hike
nail
lizard
donkey
crayon
chicken
cracker

k	r	l	i	z	a	r	d	z
r	n	e	k	c	i	h	c	g
e	d	q	a	h	i	z	z	n
k	a	x	e	s	z	k	d	o
c	x	m	e	c	t	n	o	y
a	s	s	k	a	o	a	n	a
r	r	u	i	n	o	i	k	r
c	e	w	h	w	r	l	e	c
k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



వెండితెర



గౌతమ్‌నందా

శ్రీనివాస్

(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

జయ జానకి నాయక

సంగీత

(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

చెత్త ఇలా..శ్మశానానికి వెళ్లేదెలా?

పెద్దపల్లిటౌన్: పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రుల నుంచి, పాఠశాలలు, వాణిజ్య సంస్థలు సేకరించిన వ్యర్థ పదార్థాలను పారిశుద్ధ్య సిబ్బంది శాంతినగర్‌లోని హిందూ శ్మశాన వాటికకు వెళ్లే దారిలో పడేస్తున్నారు. దీంతో ఈ దారి గుండా వ్యవసాయ పనులకు, శ్మశానానికి వెళ్లే వారికి దుర్గంధంతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వ్యర్థాల నుంచి దుర్వాసన రావడంతోపాటు దోమలు, ఈగలు వ్యాప్తి చెంది చుట్టు పక్కల పని చేసే వారికి ప్రమాదకరంగా మారే పరిస్థితులున్నాయి. నగర పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే చెత్త తొలగించి పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



శాంతినగర్ వద్ద శ్మశాన వాటికకు వెళ్లే దారిలో చెత్త

Zone Guide

నేడు న్యాయవిజ్ఞాన సదస్సు



సుల్తానాబాద్: మండలకేంద్రంలోని ట్రినిటి జూనియర్ కాలేజీలో శనివారం 10.30గంటలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు లీగల్ సర్వీస్ కమిటీ మండల చైర్మన్, జడ్జి తిరుపతి తెలిపారు.

హోమం..

సుల్తానాబాద్: కాట్నపల్లి గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో హోమం నిర్వహిస్తున్నట్లు పూజారి మురళీకృష్ణ తెలిపారు.

మోడల్ స్కూల్లో మిగిలిపోయిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



కాల్వశ్రీరాంపూర్: మల్యాల మోడల్ స్కూల్లో 6,8, తరగతులతోపాటు ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం తరగతుల్లో మిగిలిపోయిన సీట్లలో విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 20 తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి.

గర్రెపల్లి: గర్రెపల్లిలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాంబాబు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీలో చేరబోయే విద్యార్థులు శుక్రవారం నుంచి ఈనెల24 వరకు ధ్రువీకరణపత్రాలతోపాటు ఆధార్‌కార్డులతో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

జూలపల్లి: పెద్దాపూర్ ఆదర్శ పాఠశాలలో ఖాళీల భర్తీకి ఈనెల 23 వరకు దరఖాస్తులు నేరుగా పాఠశాలలో అందించవచ్చని ప్రిన్సిపాల్ మురళీధర్‌స్వామి చెప్పారు.

పొత్కపల్లి ఇన్‌చార్జి ఎస్సైగా దేవేందర్ బాధ్యతల స్వీకరణ

ఓదెల: ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌కు సుల్తానాబాద్ రెండో ఎస్సై దేవేందర్‌ను ఇన్‌చార్జిగా నియమించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై పర్శ రమేశ్‌ను మంచిర్యాల జిల్లా జైపూర్‌కు బదిలీ చేశారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

సుల్తానాబాద్: మండలంలోని పూసాల గ్రామపంచాయతీ ఆవరణలో లయన్స్ క్లబ్ , మాక్స్‌కూర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరానికి స్పందన లభించింది. వైద్యశిబిరాన్ని సుల్తానాబాద్ సీఐ అద్లూరి రాములు ప్రారంభించారు. బీపీ, షుగర్, ఈసీజీ, ఉచిత వైద్యసేవలతో పాటు 250 మందికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాఘవ, సిబ్బంది శ్రీనివాస్, వంశీ, సందీప్, రజిని, నిర్మల, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు వల్లనీలయ్య భూమేశ్, పోచమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, జూలూరి అశోక్ ఉన్నారు.

30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి రైల్వేస్టేషన్‌లో అక్రమంగా తరలించేందుకు నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. పెద్దపల్లి, సుల్తానాబాద్‌కు చెందిన అధికారులు బృందంగా ఏర్పడి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించగా బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు డీటీసీఎస్ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు.

అక్రమ పట్టాను రద్దు చేయండి

పెద్దపల్లిఅర్బన్: ప్రభుత్వ భూమిని అక్రమంగా చేయించుకున్న పట్టాను రద్దు చేయాలని కోరుతూ సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామస్తులు ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందించారు. సర్పంచ్ కోదాటి రాజకొంరయ్య మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నం.773లో నాలుగెకరాల ముప్పై గుంటల భూమిని పొట్లపల్లి శ్రీపతిరావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పరపతి ఉపయోగించి అతడి బంధువుల పేరున అక్రమంగా పట్టా చేయించుకున్నారన్నారు. దీన్ని గుర్తించిన గ్రామపంచాయతీ నాలుగేళ్లుగా భూమిని ఐకేపీ మార్కెట్‌కు కేటాయించిందన్నారు. అధికారులు స్పందించి పట్టాను రద్దు చేయాలని కోరారు. అంతకు ముందు పెద్దఎత్తున తరలివచ్చిన గ్రామస్తులు ఎమ్మెల్యే నివాసం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు పుట్ట సదయ్య, బోయిని శ్రీనివాస్, నోముల రాజిరెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, నోముల మల్లారెడ్డి, కొల్లూరి సతీష్, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌కు తరలివచ్చిన రేగడిమద్దికుంట వాసులు

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

పెద్దపల్లిటౌన్/ధర్మారం/కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తాలో గౌడసంఘం నాయకులు బుషనవేని సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు నగర పంచాయతీ చైర్మన్ ఎల్. రాజయ్య హాజరై పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎల్లమ్మ చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చాక పాపన్న విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి మహిళా విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో గీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుల రాజేశంగౌడ్ ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టీఆర్ఎస్ నాయకులు మండల సత్యనారాయణరెడ్డి, గౌడ సంఘం నాయకులు రేగుంట అశోక్‌గౌడ్, బండారి సునిల్‌గౌడ్, పడాల స్వామిగౌడ్, ఆకుల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, గౌడ సంఘం మండలాధ్యక్షుడు కాట రవీందర్‌గౌడ్, అమరగాని ప్రదీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి టౌన్ : నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లిటౌన్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల రాజమౌళిగౌడ్ , నాయకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, బిందె నాగభూషణంగౌడ్, రాజయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



బొంగోని లింగయ్య

అంశం : పాఠశాలల పనితీరు

ఎంఈవో, ఓదెల



ప్రశ్న: ఓదెల మండలంలో ప్రభుత్వ పాఠశాలలు ఎన్ని ఉన్నాయి?

జవాబు: ఓదెల మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 36 ఉన్నాయి. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు ఉన్నాయి. ఎలాంటి ఇబ్బందులు లేవు.

ప్రశ్న: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత?

జవాబు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 2900 మంది ఉన్నారు.

ప్రశ్న: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎన్నిరోజులకోసారి పర్యవేక్షిస్తున్నారు?

జవాబు: ప్రతీరోజు సీఆర్‌పీలు నాలుగు పాఠశాలలను తనిఖీ చేస్తారు. రోజూరెండు పాఠశాలలను పర్యవేక్షిస్తా.

ప్రశ్న: ఓదెల మండలంలోని పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా?

జవాబు: మండలంలో 17 గ్రామాల్లో పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారు. రైళ్లద్వారా వచ్చే ఉపాధ్యాయులు విధులకు సరిగా హాజరవుతున్నారు.

ప్రశ్న: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారా?

జవాబు: ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశాం. మధ్యలో చేరిన వారికి పంపిణీ చేస్తున్నాం. ఎలాంటి ఇబ్బందులు లేవు.

నాటిన మొక్కలు కాపాడాలి

పెద్దపల్లిరూరల్: నాటిన మొక్కలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో అమరవీరుల స్మారకస్థూపం ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ హరితహారంలో పెద్దపల్లి నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీడీ కృష్ణ, ఏపీవో మల్లీశ్వరి, నాయకులు రాజేందర్, లక్ష్మణ్, రామస్వామి, కిషన్ తదితరులున్నారు.

షూ, బెల్టులు పంపిణీ

ఓదెల: ఓదెల మండలం మడక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గంట కొంరమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ గంట రాములు, ఎన్ఆర్ఐ గంట రాహుల్ 50 విద్యార్థులకు షూస్ బెల్టు, టైలను శుక్రవారం పంపిణీ చేశారు. గోపరపల్లెలో భక్తాంజనేయస్వామి దేవస్థానంలో మకరతోరణాన్ని విరాళంగా ప్రకటించారు. పదో తరగతిలో ప్రతిభచూపిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్ ప్రత్యేకం



మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)

2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి

3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
3) శశిశేఖర్ వెంపటి
4) అశోక్ కుమార్ టాండన్

4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
1) అమెరికా 2) జపాన్
3) భారత్ 4) సింగపూర్

5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
1) నైజీరియా 2) ఇథియోపియా
3) ఈజిప్ట్ 4) అల్జీరియా

6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
1) రిలయన్స్ కేపిటల్
2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
4) బజాజ్ కేపిటల్

7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
2) వీసా 3) మాస్టర్ కార్డ్
4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్

8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
1) గంగ 2) గోదావరి
3) నర్మద 4) బ్రహ్మపుత్ర

9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
4) జాతీయ సాంకేతిక దినోత్సవం

10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
1) శ్రీనివాస్ కులకర్ణి
2) సందీప్ చక్రబర్తి
3) సోమ్‌నాథ్ భరద్వాజ్
4) తను పద్మనాభన్

11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్

12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
1) అక్షరాస్యత దశాబ్ది
2) జీవ వైవిధ్య దశాబ్ది
3) పేదరిక నిర్మూలన దశాబ్ది
4) నిరాయుధీకరణ దశాబ్ది

13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా

14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ

15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) ఫ్రాన్స్ 2) జర్మనీ
3) కెనడా 4) జపాన్

16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
3) హరియాణా 4) పంజాబ్

17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
3) అమూల్ థాపర్
4) వివేక్ మూర్తి

18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
1) చైనా, జపాన్
2) మాల్దీవులు, ఫ్రాన్స్
3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే

19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్

20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
3) విప్రో 4) ఇన్ఫోసిస్

21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సునయన సింగ్ 2) మీరా కుమార్
3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి

22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) రాంశంకర్ కథేరియా
2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
4) యోగేంద్ర పాశ్వాన్

23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
1) ఫ్రాన్స్ 2) ఇటలీ
3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్

24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
1) కేరళ హైకోర్టు
2) అలహాబాద్ హైకోర్టు
3) గుజరాత్ హైకోర్టు
4) రాజస్థాన్ హైకోర్టు

25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
3) స్వీడన్ 4) పోలాండ్

26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
1) 7.1 2) 7.5
3) 8.1 4) 8.2

27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
1) చైనా 2) అమెరికా
3) జర్మనీ 4) మెక్సికో

28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
1) ఫ్రాన్స్ 2) యూకే
3) జపాన్ 4) రష్యా

29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
1) కెనడా 2) అర్జెంటీనా
3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్

30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
3) సెయింట్ పీటర్స్‌బర్గ్
4) ఎకాతెరిన్‌బర్గ్

31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
3) కొలంబియా 4) పెరూ

32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
3) కావ్య శివశంకర్
4) మీరా దెథియా

33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
1) పెంటేల హరికృష్ణ (భారత్)
2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
4) డింగ్ లీరెన్ (చైనా)

34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
1) బెంగళూరు ఎఫ్‌సీ
2) మోహన్ బాగాన్
3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ

35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
3) భారత్ 4) ఆస్ట్రేలియా

36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
1) విరాట్ కోహ్లీ
2) రవిచంద్రన్ అశ్విన్
3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార

37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
1) నేపాల్ 2) భారత్
3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక

38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
1) సెబాస్టియన్ వెటెల్
2) కిమీ రైకోనెన్
3) లూయిస్ హామిల్టన్
4) నికో రోస్‌బర్గ్

39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
1) చైనా 2) ఇండోనేసియా
3) దక్షిణ కొరియా 4) భారత్

40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

క్వార్టర్లు ఆర్జీ-2లో..

కేటాయింపు ఆర్జీ-3లో..





ఇబ్బందులు పడుతున్న కార్మికులు • ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు

పట్టించుకోని సంబంధిత అధికారులు

యైటింక్లయికాలనీ(పెద్దపల్లిజిల్లా): రామగుండం-2 ఏరియాలో క్వార్టర్లు ఏళ్లతరబడి ఖాళీగా ఉంటున్నాయి. కేటాయింపు, నిర్వహణ కూడా సక్రమంగా ఉండడం లేదు. ఆర్జీ-2 పరిధిలోని క్వార్టర్లు యైటింక్లయిన్‌కాలనీ ఉండగా... వాటి కేటాయింపు మాత్రం ఆరు కిలోమీటర్ల దూరంలోని ఆర్జీ-3 ఏరియా అధికారులు చూస్తున్నారు. దీంతో సమన్వయం కొరవడి క్వార్టర్లను వినియోగించుకోలేకపోతున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని సీ-2 వంద క్వార్టర్లు కేటాయింపు ఆర్జీ-3 యాజమాన్యం చూస్తోంది. ఈ క్వార్టర్లలో సుమారు 60పైగా ఏళ్ల తరబడి ఖాళీగానే ఉంటున్నాయి. దీంతో కార్మికేతరులు ఆక్రమించుకుంటున్నారు. ఎస్‌టీ-2 క్వార్టర్లు 1008, సీ-2 వంద, జయశంకర్‌నగర్ ఎండీ 28, టీ-1 వంద, టీ-2 వంద, పదవీ విరమణ పొందిన ఆర్జీ-3 ఏరియా కార్మికుల క్వార్టర్ల కేటాయింపును ఆర్జీ-3 అధికారులే చేపడుతున్నారు. దీంతో అసలు ఎన్ని క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి? ఎన్ని కేటాయించారు? ఎందుకు ఖాళీగా ఉంటున్నాయి? అని చూసే వారు లేకుండా పోయారు.

ఖాళీగా ఉంటున్న సీ-2 క్వార్టర్లు

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న సీ-2 టైప్ క్వార్టర్లు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంటున్నాయి. మొత్తం 100 క్వార్టర్లు ఉండగా, అందులో సగానికిపైగా ఖాళీగా ఉన్నాయి. వీటిని సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాల్సి ఉంది. కానీ ఆ స్థాయి అధికారులు ఆ క్వార్టర్లపట్ల విముఖత చూపుతున్నారు. కాలనీలో ఉన్న షిర్కే, టీ-1, టీ-2 టైపు క్వార్టర్లు కూడా చాలా వరకు ఖాళీగానే ఉంటున్నాయి.

నిబంధనల పేరుతో..

సీ-2 టైపు క్వార్టర్లు సూపర్‌వైజర్ స్థాయి అధికారులకు కేటాయించాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ కేడర్ అధికారులు సుముఖంగా లేరు. క్వార్టర్లు ఖాళీగానే ఉంచుతున్నారు తప్ప మరో డిజిగ్నేషన్‌కు ఇచ్చేందుకు చొరవ చూపడం లేదు. క్వార్టర్లలో ఎవరూ ఉండకపోవడంతో కిటికీలు, ఇతర సామగ్రి చోరీకి గురవుతున్నాయి. ఈవిషయంలో అధికారులు నిర్ణయం తీసుకొని తర్వాత డిజిగ్నేషన్‌కు కేటాయించి క్వార్టర్లు ఖాళీగా లేకుండా చూడాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. కొన్ని క్వార్టర్లు ఖాళీగా ఉండటంతో పక్క క్వార్టర్లలో ఉన్న వారు కూడా ఒకింత ఇబ్బందులకు గురవుతున్నారు.

ఏళ్ల తరబడి ఖాళీగా ఉంటున్న సింగరేణి క్వార్టర్లు (ఇన్‌సెట్) క్వార్టర్ల సమీపంలో పెరుగుతున్న పాముల పుట్ట

తరచూ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం



క్వార్టర్లు ఖాళీగా లేకుండా తరచూ క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం. ఎందుకో సీ-2 క్వార్టర్లలో ఉండేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుని అన్ని డిజిగ్నేషన్లకు ఈ క్వార్టర్లు కేటాయించేలా చూస్తాం. ఫోర్‌మెన్ ట్రైనీ, ఓవర్‌మెన్ ట్రైనీలకు సీ-2 క్వార్టర్లు కేటాయిస్తున్నాం. కాలనీలోని మిగితా ఖాళీ క్వార్టర్లు గుర్తించి వాటిని కూడా కేటాయించేలా కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తాం.

–సాల్మన్‌రాజ్, ఆర్జీ-3 అధికార ప్రతినిధి

మట్టి గణపతి.. మహా గణపతి

- పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకం
- జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్‌రావు



మట్టి విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

పెద్దపల్లిఅర్బన్: పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన మట్టి గణపతి.. మహా గణపతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలన్నీ పర్యావరణ పరిరక్షణ కోసం నిర్దేశించబడ్డాయని, సమాజంలో వచ్చిన మార్పులతో వేడుకల్లో సైతం మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ వల్ల కలిగే అనార్థాలను ఆయన వివరించారు. నవరాత్రి ఉత్సవాల్లో ఉపయోగించే 21 రకాల ఆకుల విశిష్ఠతను, వాటి వల్ల కలిగే లాభాలను తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన పెంచుకుని చుట్టు పక్కల వారిని చైతన్యవంతులను చేస్తే విజయం సాధించినట్లేనన్నారు. అనంతరం విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ ప్రాజెక్ట్ అధికారి బోస్కే విద్యాసాగర్, జిల్లా కోఆర్డినేటర్ రవినందన్‌రావు, శ్రీనివాస్, హెచ్‌ఎం మురళీనాయక్, ఉపాధ్యాయులు పురుషోత్తం, జానకీ, సంధ్య, షఫీ పాల్గొన్నారు.

బీఎంఎస్ పోరాట ఫలితమే సర్క్యులర్

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం):: సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం పోరాట ఫలితంగానే సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలతో పాటు మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులను పెంచుతూ సర్క్యులర్ జారీ చేసిందని ఆ సంఘం అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైపవర్ కమిటీ వేతనాలు సైతం సింగరేణిలో అమలయ్యేలా బీఎంఎస్ పోరాడుతుందన్నారు. మహిళలకు గతంలో మూడు నెలలు ఉన్న ప్రసూతి సెలవులను 6 నెలలకు పెంచాలని గత ఏడాది అక్టోబర్ నుంచి యాజమాన్యాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించినందుకుగాను యాజమాన్యానికి, కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, బీజేపీ శాసనసభాపక్ష నాయకులు కిషన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి పి.మాధవ్‌నాయక్, కార్పొరేట్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాస్, డి.బాబూరావు, కె.ఓదయ్య, ఇ.చంద్రశేఖర్, కమల్‌సింగ్, బండా కుమారస్వామి, మోహన్‌రావు, వీరయ్య, సాంబయ్య, బండా కోటి, ఏరియా కమిటీ సభ్యులు ఎస్.డి.యాకుబుదీన్, రాంచందర్ పాల్గొన్నారు.

వర్షంతో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- రీజియన్‌లో 12 వేల టన్నుల ఉత్పత్తికి అంతరాయం
- నిలిచిపోయిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు

రుద్రంపూర్(భద్రాద్రికొత్తగూడెం): శుక్రవారం తెల్లవారు జాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా కొత్తగూడెం రీజియన్‌లో 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి విఘాతం ఏర్పడింది. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీలో 13 వేల టన్నుల ఉత్పత్తికి 10 వేల టన్నుల ఉత్పత్తి జరిగింది. కొత్తగూడెంలోని 7.500 టన్నులకు 4,500, అదేవిధంగా మణుగూరు ఏరియాలో 16 వేల టన్నులకు కేవలం 11 వేలు ఉత్పత్తి అయింది. జేవీఆర్‌ఓసీలో రోజువారి జరగాల్సిన 60 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి 40 వేల క్యూబిక్ మీటర్ల పనులు జరిగాయి. జీకేఓసీలో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీకి, మణుగూరులో 10 వేల క్యూబిక్ మీటర్ల ఓబీ పనులు నిలిచిపోయాయి. రీజియన్‌లో సుమారు 18 సెంటీమీటర్ల వర్షం పాతం నమోదయింది. శుక్రవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా క్వారీలోని హాల్‌రోడ్డు బురదమయంగా మారాయి. అధికారులు సిబ్బందితో రోడ్లను చదును చేయిస్తున్నారు. క్వారీలలో చేరిన వర్షం నీటిని ప్లాన్‌టూన్ పంపుల ద్వారా తొలగిస్తున్నారు.




జీకేఓసీలో నీరు చేరిన దృశ్యం

భూపాలపల్లిలో...

కోల్‌బెల్ట్(భూపాలపల్లిజిల్లా): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూపాలపల్లి ఏరియాలోని ఉపరితల గని (కేటీకే ఓసీపీ-1)లోకి నీరు భారీగా చేరింది. దీంతో పని స్థలాల్లోకి నీరు చేరినందున శుక్రవారం ఉత్పత్తి నిలిచింది. పని స్థలాలకు వెళ్లే బెంచ్‌లు బురదగా మారగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచాయి. నీటిని తోడేందుకు అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు. పని స్థలాల్లో నీరు చేరటం వల్ల 5 వేల ఉత్పత్తికి విఘాతం కలిగింది. బంకర్ల వద్ద నీరు చేరింది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కేఓసీ పిట్-1లో టవర్ లైట్లు

టేకులపల్లి(భద్రాద్రికొత్తగూడెం): ఇల్లెందు ఏరియా సింగరేణి కాలరీస్ పరిధిలోని కోయగూడెం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు పిట్-1లో యాజమాన్యం రెండు అధునాతన టవర్ లైట్లు ఏర్పాటు చేసింది. ఒక్కో టవర్ వ్యవస్థ ధర. 15లక్షలు. పిట్-1 క్వారీలో ఒకటి, డంపింగ్ యార్డు మరొకటి ఏర్పాటు చేశారు. 16 మీటర్ల ఎత్తు వరకు పెంచుకోవచ్చు. వెలుగు 400 మీటర్ల దూరం వరకు విరజిమ్ముతుంది. ఒక్కో టవర్‌కు 12 నుంచి 15 లైట్ల వరకు అమర్చుకోవచ్చు. జనరేటర్ సాయంతో పనిచేసే ఈ లైట్లను ఒక చోట నుంచి మరొచోటకు సులభంగా తరలించేందుకు చక్రాలు అమర్చారు. రక్షణ కోసం ఈ టవర్లు ఏర్పాటు చేసినట్లు పీఓ తెలిపారు.



రాత్రి వేళలో వెలుగులు విరజిమ్ముతున్న లైటింగ్ టవర్ (ఇన్‌సెట్) కేఓసీ పిట్-1 డంపింగ్ యార్డులో ఏర్పాటు చేసిన లైటింగ్ టవర్

పెద్దపల్లి | శనివారం | ఆగస్టు | 19 | 2017 సాక్షి

ఈ-లర్నింగ్‌తో పనులు వేగవంతం

- అధికారులు పనితీరులో మార్పు తెచ్చుకోవాలి
- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి


శిక్షణకు హాజరైన అధికారులు, సిబ్బంది

పెద్దపల్లిఅర్బన్: మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధికారులు పనితీరులో మార్పు తెచ్చుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ట్రినిటి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ–లెర్నింగ్, ఈ–ఆఫీస్ ట్రెనింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగానే ఈ–లెర్నింగ్ విధానాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రతి అధికారీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 75 శాతం కాగితరహిత పనులను వంద శాతం చేసేందుకు శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. వీటిపై అవగాహన కల్పించడానికి కమిట్‌ను ప్రవేశపెట్టిందని, ఈ పథకాన్ని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఆరు రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తామన్నారు. అధికారులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు అధికారులకు శిక్షణను అందించాలని సాంకేతిక నిపుణులను కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ జాన్‌శ్యాంసన్, సీపీవో రవీందర్, ఇన్‌చార్జి డీఆర్‌డీవో ప్రేమ్‌కుమార్, డీఈవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

జెడ్పీ మాజీ చైర్మన్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్


మాట్లాడుతున్న లక్ష్మణ్‌కుమార్

ధర్మారం(ధర్మపురి): ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని జెడ్పీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ధర్మారంలోని అతిథిగృహంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఉద్యోగాలు తదితర హామీలను విస్మరించిందని పేర్కొన్నారు. ఎంపీ బాల్క సుమన్, ముఖ్య సలహాదారుడు వివేకానంద్ ప్రజాసమస్యలను పట్టించుకోకుండా స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. చీఫ్‌విప్‌గా ఈశ్వర్ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోవటం లేదన్నారు. ఈశ్వర్ అనుచరులు పైరవీలకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూనే.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాగంటి కొండయ్య, నాయకులు గంధం నారాయణ, మేగానాయక్, దాసరి ఓదేష్, గంగాధర తిరుపతి, నేరేళ్ల అంజయ్య, సంతోష్, కట్ట మొగిలి, ముత్యాల వీరస్వామి, బొడ్డుపల్లి నాగరాజు, ఎదుల్ల అంజయ్య, పెర్క భానేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

కలెక్టరేట్‌ను ముట్టడించిన ఒప్పంద ఉద్యోగులు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

పెద్దపల్లిఅర్బన్: సమాన పనికి సమాన వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేస్తూ సర్వశిక్షా అభియాన్ ఒప్పంద ఉద్యోగుల సంఘం శుక్రవారం కలెక్టరేట్‌ను ముట్టడించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కుంబాల సుధాకర్ మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా సర్వశిక్షా అభియాన్ ఒప్పంద ఉద్యోగులుగా కొనసాగుతున్న తమకు న్యాయం జరగటం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. సర్వశిక్షా అభియాన్ ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి ప్రభుత్వం మాట నిలుపుకోవాలని కోరారు. మహిళలకు ఆర్నెల్ల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులను మంజూరు చేయాలని, ప్రతినెలా మొదటి తేదీనాడే వేతనం చెల్లించేలా ఉత్తర్వులను జారీ చేయాలన్నారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని ప్రకటించారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. డీపీఓ, డీఎమ్మెల్టీ, యూఆర్‌ఎస్, ఎంఐఎస్, సీసీఓ, కేజీబీవీ, సీఆర్‌టీ, నాన్ టీచింగ్ స్టాఫ్, మెసెంజర్స్ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవితాంజలి పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాగృతి నాయకులు

పెద్దపల్లిటౌన్: తెలంగాణలోని కవులను గుర్తించి వారి రచనలను భావితరాలకు అందించేందుకు జాగృతి ఆధ్వర్యంలో కవితాంజలి నిర్వహిస్తున్నామని జాగృతి జిల్లా కన్వీనర్ సంగ్రాంసింగ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లిలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట జాగృతి కవితాంజలి పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది కవులు, కళాకారులు తమ కలాలకు పదునుపెట్టి, అనేక పాటలు అందించి ఉద్యమానికి ఊతమిచ్చారని గుర్తుచేశారు. కవులు తమ రచనలు, కవితల ద్వారా బాల్యం, జీవన విధానం, వృత్తులు, భాషా సంస్కృతి, కళలు, ప్రకృతి అంశాలపై కవి సమ్మేళనానికి హాజరుకావాలని కోరారు. సిద్దిపేటలో ఈనెల 2న ప్రారంభమైన తెలంగానం కవితాంశంగా జాగృతి కవితాంజలి పేరుతో రాష్ట్రవ్యాప్త కవిసమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. పెద్దపల్లిలో ఈనెల 24న సాయంత్రం 4గంటల నుంచి స్థానిక డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో కవితాంజలి కవి సమ్మేళనం జరుగుతుందన్నారు. కవులు అత్యుత్తమ కవితలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 9490401881, 9505603668లో సంప్రదించాలన్నారు. జిల్లా కో–కన్వీనర్ గండు కృష్ణమూర్తి, రాజేందర్, బందెల సంపత్, మహిళా కన్వీనర్ వేదశ్రీ, మొల్గూరి స్వప్న, విశ్వవాణి, వకుల, బొగ్గుల సాయికృష్ణ, వేల్పుల సాయిరాం, సుధీర్, రాజేశ్‌యాదవ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

నాటు వేయకుండానే వరిసాగు

- కర్ణాటకలో 'ఈద' బృందం అధ్యయనం


పంటలను పరిశీలిస్తున్న ఈద బృందం

పెద్దపల్లిరూరల్: నాట్లు వేయకుండానే వరిపంటను సాగుచేసే విధానాన్ని శుక్రవారం ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లాలో పరిశీలించింది. తక్కువ సాగునీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించేందుకు అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులపై ఆరాతీసింది. వరిపంటను సాగుచేసేందుకు చదును చేసే విధానాన్ని తెలుసుకున్నట్లు ఐడీసీ చైర్మన్ తెలిపారు. అనంతరం రాయచూర్‌లోని వ్యవసాయ పరిశోధనాకేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆధునిక పద్ధతులతో చేస్తున్న విత్తనోత్పత్తి విధానాన్ని తెలుసుకున్నారు. ఆయన వెంట ఆగ్రోస్ చైర్మన్ కిషన్‌రావు, భూంరెడ్డితోపాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులు ఉన్నారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

పెద్దపల్లిఅర్బన్: రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు తహసీల్దార్లు, పలువురు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లను బదిలీచేస్తూ ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎలిగేడు తహసీల్దార్ నాగరాజమ్మను ఆర్డీవో కార్యాలయం డీఏవోగా, ధర్మారం తహసీల్దార్ సురేష్‌ను ఎలిగేడుకు బదిలీ చేశారు. మంథని ఆర్‌ఐ వెంకట్రాజంను ముత్తారానికి, రామగుండం ఆర్‌ఐ కుమార్‌ను మంథనికి, సుల్తానాబాద్ ఆర్‌ఐ రాజేంద్రప్రసాద్‌ను రామగుండానికి బదిలీ చేశారు.

ఓదెల మల్లన్నకు లక్ష బిల్వార్చన



ఓదెల(పెద్దపల్లి): శ్రావణమాసం సందర్భంగా ఓదెల మల్లికార్జునస్వామికి లక్షబిల్వార్చన పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పూజారి భద్రయ్య ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరిపించారు. ప్రత్యేక వేదికపై దేవతామూర్తులు ఆసీనులు కాగా.. 100మంది దంపతులు లక్ష బిల్వార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. ఆలయ ఈవో మారుతి, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. సర్పంచ్ ఆకుల మహేందర్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్యయాదవ్ పాల్గొన్నారు.



యైటింక్లయిన్‌కాలనీ: స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని సీటూ క్వార్టర్ల పక్కన పాముల పుట్టలతో ఉద్యోగుల కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయి. క్వార్టర్లకు ఆనుకుని పాముల పుట్టలు, చెట్ల పొదలతో ఇబ్బందులు పడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

అధ్వానంగా బైక్ స్టాండ్

గోదావరిఖనిటౌన్ : గోదావరిఖని ఆర్టీసీ బస్‌స్టేషన్ వద్ద ఏర్పాటుచేసిన బైక్ స్టాండ్ అధ్వానంగా మారింది. వర్షాకాలంలో తడుస్తూ.. ఎండాకాలంలో ఎండుతూ వాహనాలు చెడిపోతున్నాయి. ప్రతి సంవత్సరం సౌకర్యాలపై శ్రద్ధ వహించాల్సిన ఆర్టీసీ బైక్‌స్టాండ్ యాజమాన్యం, డిపో అధికారులు నిర్లక్ష్యంతో వాహనదారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. బైక్ స్టాండ్‌కు లక్షల్లో కిరాయిలు వసూలు చేస్తున్న యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు వేర్వేరు అవసరాలు, పనులు, ఉద్యోగరీత్యా మంచిర్యాల, ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, ఇతర జిల్లాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఇక్కడ వాహనాలను పార్క్‌చేసి వెళ్తారు. బైక్ స్టాండ్ బాగ లేక ఇబ్బందులు పడుతున్నారు. కొంతకాలంగా పలువురు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం లేదని ఆరోపిస్తున్నారు.



చెట్ల కింద నిలిపిన వాహనాలు

లక్షల్లో కిరాయిలు...

ప్రతి నెలకు రూ.60వేల అద్దెతోపాటు ఎనిమిది నెలల అడ్వాన్స్‌ను ముందస్తుగా తీసుకుంటున్నారు. వీటి మొత్తం సంవత్సరానికి సుమారు రూ.6 లక్షల వరకు ఉంటుంది. లక్షల్లో కిరాయిలు వసూలు చేస్తున్న డిపో నిర్వాహకులు కొన్ని సంవత్సరాలుగా వాహనాల పార్కింగ్ కోసం షెడ్లు నిర్మించి, ఇతర సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారని వాహనదారులు అంటున్నారు.

రెండేళ్లకోసారి రెట్టింపు కిరాయి...

ప్రస్తుతం నిర్వహిస్తున్న బైక్ స్టాండ్ కిరాయి ప్రతి రెండేళ్లకోసారి పెంచుతున్నారు. సుమారు ఎనిమిదేళ్లుగా ఇక్కడి వాహనదారులు సంబంధిత అధికారులు వినతిపత్రాలు అందించి షెడ్డును ఏర్పాటుచేయాలని కోరినప్పటికీ ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఏం చేయలేని స్థితిలో తప్పనిసరిగ్గా వాహనాలను ఆరుబయట పెడుతున్నారు.

సదుపాయాలు కరువు...

ప్రతి సంవత్సరం వాహనదారులకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు చెడిపోవడం, పెట్రోల్ ఆవిరి కావడం, వర్షంలో తడుస్తుండడంతో వాహనాలు పనికిరాకుండా పోతున్నాయి. షెడ్డు బయట వాహనాలు పార్కింగ్ చేయడంతో మరమ్మతులకు గురవుతున్నాయి.

నిర్వాహకులే షెడ్డు నిర్మించుకోవాలి

బస్‌స్టేషన్‌లో బైక్ స్టాండ్ నిర్వహకులే షెడ్డు నిర్మించుకోవాలి. ఈ ఆర్థిక సంవత్సరానికి కొత్త టెండర్లు పిలిచి వారితోనే షెడ్డు నిర్మించేందుకు కృషి చేస్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరానికి కొత్త షెడ్డు నిర్మించి. బైక్‌లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.
– రవీందర్, ఖని బస్‌డిపో మేనేజర్

న్యూస్ బాక్స్

హైకోర్టును ఆశ్రయించిన ఖాజిపల్లి గ్రామస్తులు

జ్యోతినగర్: ఖాజిపల్లి గ్రామంలో ఏర్పాటుచేయనున్న బార్ అండ్ రెస్టారెంట్‌ను తొలగించాలని గ్రామస్తులు హైకోర్టును ఆశ్రయించారు. వారం రోజులుగా బార్‌ను తొలగించాలని మహిళలు, గ్రామస్తులు నిరసన చేస్తున్న విషయంపై ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణకు విన్నవించారు. ఆయన బార్‌ను తొలగించాలని ఉన్నతాధికారులకు లేఖ రాశారు. అయినప్పటికీ బార్ నిర్వాహకులు ప్రారంభించేందుకు యత్నించడంతో మేకల లింగయ్య హైకోర్టులో ప్రయివేటు పిటిషన్ వేశారు. ఈ క్రమంలో కేసు విచారణ సోమవారం జరుగనున్నట్లు సమాచారం.

విద్యార్థులకు నోట్‌బుక్కుల పంపిణీ

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఎన్టీపీసీ సీఎస్సార్‌లో భాగంగా పాఠశాలకు మంజూరు చేసిన నోట్‌బుక్‌లను పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సూర కళ చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముకుందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగన్నాథ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

జ్యోతినగర్: జగన్నాథ ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ 3వ డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీలో ఆలయ నిర్మాణానికి మాజీ కౌన్సిలర్ కత్తెరమల్ల రమేశ్ భూమి పూజచేశారు. కాలనీలో అధికశాతం మంది కార్మికులు ఒడిశాకు చెందిన వారు కావడంతో వాళ్ల కోరిక మేరకు ఆలయాన్ని నిర్మించేందుకు తీర్మానించి భూమిపూజ చేసినట్లు రమేశ్ పేర్కొన్నారు. అర్చకులు సంతోశ్, నర్సయ్య, బృందావన్ గురుస్వామి, ప్రకాశ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన జెడ్పీటీసీ

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వాస్పత్రిని రామగుండం జెడ్పీటీసీ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కందుల సంధ్యారాణి శుక్రవారం సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవాలు చేయించుకోవాలని, ఆస్పత్రిలో కార్పొరేటర్‌స్థాయిలో అందిస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డివిజన్ సమస్యలపై మేయర్ పరిశీలన

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ శుక్రవారం 21వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ డి.జాన్‌శాంసన్‌తో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని అడ్డగుంటపల్లి, గణేష్‌నగర్, మార్కండేయకాలనీ రోడ్డు పక్కనున్న కాలనీలను పరిశీలించారు. తాగునీటి లీకేజీలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలతోపాటు రోడ్లపై ఏర్పడిన గుంతలను పరిశీలించి స్థానికుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే డివిజన్‌లోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను మేయర్ ఆదేశించారు. డివిజన్‌లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. నాయకులు మేకల సమ్మయ్యయాదవ్, రత్నాకర్, సాంబమూర్తి ఈఈ మహేందర్, ఏఈ సాబాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కిషోర్‌కుమార్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ మాట్లాడుతున్న మేయర్ లక్ష్మీనారాయణ

కార్పొరేషన్‌లో అభివృద్ధి శూన్యం

కోల్‌సిటీ: టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినప్పటికీ రామగుండం కార్పొరేషన్‌లో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదని వైఎస్సార్‌సీపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్‌లో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్‌లో సరైన రోడ్లులేవని, మెడికల్ కళాశాల, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో వెనుకబడి ఉన్నారు. కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించినప్పటికీ పార్కుల నిర్మాణం లేదని, జాతీయ రహదారి ఫ్లైఓవర్ నిర్మించకపోవడం ఇక్కడి నాయకుల లోపని ఎద్దేవా చేశారు. జాతీయ రహదారి విస్తరణ నగరంలోనే ఆపేశారన్నారు. నాయకులు స్పందించి ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి ముల్కల గోవర్ధనశాస్త్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు రత్నాకర్, తిరుపతి, పర్వతాలు, లక్ష్మణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

కోల్‌సిటీ: గోదావరిఖని తిలక్‌నగర్‌లోని శ్రీధర్మశాస్త నిత్యాన్నదాన వేదికలో సేద తీరుతున్న వృద్ధులకు శుక్రవారం ఎల్‌బీనగర్‌కు చెందిన మొట్టె లక్ష్మయ్య, ప్రమీల దంపతులు అన్నదానం చేశారు. తమ కుమారుడు శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. అఖిల్, శ్రీకాంత్, స్వాతి, రజిత, తిరుపతి, సుధాకర్, సమ్మక్క, రాజనీరు పాల్గొన్నారు.

సాయి సేవాసమితిలో అన్నదానం

జ్యోతినగర్: ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ సాయి సేవాసమితిలో రామగుండం లయన్స్ క్లబ్‌ఆఫ్ రామగుండం వారిచే శుక్రవారం అన్నదానం నిర్వహించారు. సుగుణ జ్ఞాపకార్థం డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాజేందర్, గుండా వీరేశం, శంకర్ సాయి సేవాసమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

దోమలు విపరీతంగా పెరిగాయి

యైటింక్లయిన్‌కాలనీ: వర్షాకాలంలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. కార్మిక వాడల్లో సంచారం పెరిగింది. ఎన్నోసార్లు పందులను తరలిస్తున్నామని కార్పొరేషన్ అధికారులు పేర్కొంటున్నా ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారు. పందులు కార్మికవాడలకు దూరంగా తరలించాలి. దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలి.



– బక్కతట్ల శేఖర్, కాలనీవాసి

కోతుల బెడద

కోతులు ఇళ్లలోకి చొరబడి చేతికందిన వస్తువుల్ని ఎత్తుకెళ్తున్నాయి. చెట్లకు కాయలు లేకుండా చేస్తున్నాయి. కనబడిన వారిని బెదిరిస్తూ గాయపరుస్తున్నాయి. కోతుల మూకలు కాలనీలో కార్మికవాడల్లో తిరుగుతూ షాపుల్లోకి చొరబడి ఇబ్బంది పెడతున్నాయి. వీటిని వెంటనే కార్మిక వాడల నుంచి తరలించేలా చర్యలు తీసుకోవాలి.



– మడిపెల్లి సాగర్, చిరువ్యాపారి



మన రామగుండం
సాక్షి పెద్దపల్లి
శనివారం | ఆగస్టు | 19 | 2017

వెండితెర



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

లై
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 8:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

పోతనకాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటెప్పుడో

యైటింక్లయిన్‌కాలనీ: అధునాతన హంగులతో విశాలమైన ప్రాంతంలో పదేళ్ల క్రితం నిర్మించిన మహాకవిపోతనకాలనీలో నేటికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టలేదు. దీంతో కార్మిక కుటుంబాలు ఇబ్బంది పడతున్నాయి. క్వార్టర్లు నిర్మించే సమయంలో కాంట్రాక్టర్ ఏర్పాటుచేసుకున్న స్టోరేజీ షెడ్లలో షాపింగ్ కాంప్లెక్స్ నేటికి కొనసాగుతోంది.



వ్యాక్సిన్లతో విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా

- లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాలరావు
- నియోజకవర్గ వ్యాప్తంగా టీకాల పంపిణీ

గోదావరిఖనిటౌన్/కోల్‌బెల్ట్/పాలకుర్తి/రామగుండం/జ్యోతినగర్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని రేయిన్ బో పాఠశాలలో రామగుండం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తట్టు, రుబెల్ల వ్యాక్సిన్లను విద్యార్థులకు వేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాలరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వ్యాక్సిన్లు విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా కలిగించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. సప్తగిరి కాలనీలోని శ్రీ అక్షర పాఠశాలలోని విద్యార్థులకు వ్యాక్సిన్ టీకాలను వేశారు. జనగామలో గోదావరఖని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వ్యాక్సిన్‌వేశారు. పాలకుర్తి మండలంలోని కుక్కలగూడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బసంత్‌నగర్, ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు బసంత్‌నగర్, పుట్నూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను మొత్తం 850 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేశారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని రెయిన్‌బో స్కూల్‌లో రామగుండం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎం.ఆర్. వాక్సిన్లను వైద్య సిబ్బంది వేశారు.అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల్లో రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ చేశారు. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్‌లోని న్యూపోరట్‌పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్పొరేటర్ వెంగల పద్మలత వ్యాక్సిన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్, జోనల్ చైర్మన్ గుండా వీరేశం, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాలసాని స్వప్న, డైరెక్టర్ కోట కుమార్, సృజని, ప్రిన్సిపాల్ ఫిబి, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, సభ్యులు అమరేందర్, సిబ్బంది లక్ష్మి, అంగన్ వాడీకార్యకర్తలు, కార్పొరేషన్ అధ్యక్షులు మండ రమేశ్, గడ్డం శ్యాంకుమార్, బుర్ర సుధీర్ కుమార్, ప్రవీన్‌కుమార్, నవీన్, జలందర్, ఎస్ఎంసీ చైర్మన్ నూతి సత్యనారాయణ, కేశోరాం అధికారులు శ్రీనాథ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్,



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

Zone Guide

డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సతీశ్‌కుమార్



యైటింక్లయిన్‌కాలనీ: డిప్లమా స్టూడెంట్స్ ఫెడరేషన్(డీఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా జిల్లాకేంద్రానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి గడ్డం సతీశ్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఎరవెల్లి జగన్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా సతీశ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలల సమస్యలు, డిప్లమా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎంపికచేసిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

20న జేఎంఈటీల సమావేశం

గోదావరిఖని: పట్టణంలోని భాస్కర్ రావుభవన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న ఆర్జీ–1 ఏరియాలో పనిచేస్తున్న జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ (జేఎంఈటీ) సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లయ్య తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వై.గట్టయ్య, వి.సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శి డి.శేషయ్య పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఆర్జీ–1 ఏరియాలోని జేఎంఈటీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

డబుల్ మోసంపై నిరసన



దీక్షలో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు

రామగుండం: డబుల్ బెడ్ రూం పథకం ఎంపికలో అసలు లబ్ధిదారులకు జరిగిన అన్యాయంపై అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామ లబ్ధిదారులు శుక్రవారం ఒకరోజు దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోలివాడ ప్రసన్నకుమార్, చిలుక శ్రావణ్, గోపు శంకర్‌యాదవ్, ఎల్లబోయిన ధర్మేందర్, గెల్లు మహేష్‌యాదవ్, మేఘనాథ్ తదితరులున్నారు.

మక్కాన్‌సింగ్‌కు కాంగ్రెస్ నాయకుల స్వాగతం

పాలకుర్తి: జల సాధన పాదయాత్ర చేపట్టిన శాప్ మాజీ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు శుక్రవారం బసంత్‌నగర్, ధర్మారం క్రాస్‌రోడ్ వద్ద వద్ద ఫోర్‌లైన్ రహదారిపై కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బయ్యపు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కన్నాల, రాణాపూర్, బసంత్‌నగర్, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని బస్టాండ్ వద్ద డప్పు వాయిద్యాలు, మంగళహారతులతో మక్కాన్‌సింగ్‌కు స్వాగతం పలికి పూలమాలతో సన్మానించారు. అనంతరం మక్కాన్‌సింగ్ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన వెంట నాయకులు గంగాధర రమేశ్, శ్రీనివాస్, ఉన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి

గోదావరిఖనిటౌన్/పాలకుర్తి: గోదావరిఖని గౌడసంఘం ఆధ్వర్యంలో బహుజన నాయకుడు సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక జీఎం కాలనీలోని అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోట రవిగౌడ్ హాజరై కేక్ కట్ చేశారు. అనాథ పిల్లలకు స్వీట్లు పంపిణీచేశారు. బసంత్‌నగర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంజయ్య, సురేందర్, తిరుపతి, కృష్ణ, పొన్నం సత్తయ్య, కొండ నారాయణ, ముత్యం సంతోశ్, ముక్కెర శ్రీనివాస్, మేరుగు కుమార్, పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

ఇంటర్వ్యూ

సోమారపు లావణ్య
అంశం : డివిజన్ అభివృద్ధి
రామగుండం, 46వ డివిజన్



జ్యోతినగర్: ప్రశ్న: 46 డివిజన్‌లోని అభివృద్ధి పనుల వివరాలు?

జవాబు: గౌతమినగర్ సెంటర్‌లో వారసంత నిర్వహణకు ప్లాట్‌పాంల నిర్మాణం, రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్లు, బీటిరోడ్లు, నాలాల ఏర్పాటు, శాంతినగర్, ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో ఓపెన్ డ్రెయిన్‌ల నిర్మాణంతో పాటు అమృత్ నిధులు రూ.50 లక్షలతో పార్కు నిర్మాణం ప్రారంభించాం.

ప్రశ్న: మరుగుదొడ్లు ఎంతశాతం నిర్మించారు?

జవాబు: మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న వారందరికి అనుమతిని మంజూరు చేయించాం. ఎన్టీపీసీ సంస్థ సహకారంతో ప్రభుత్వం అందించే డబ్బులతో పాటు మరో రూ.4వేలు కొంతమందికి అందించాం. ఎక్స్–సర్వీస్‌మెన్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం కొనసాగుతోంది.

ప్రశ్న: అన్ని ప్రాంతాలకు మంచినీరు అందుతుందా?

జవాబు: అన్ని ప్రాంతాలకు తాగునీరు సరిగ్గా అందడంలేదు. అమృత్ పథకంలో భాగంగా ఇంటింటికి త్వరలో తాగునీటి కనెక్షన్లను ఇచ్చేందుకు అధికారులు పనులు వేగంగా చేస్తున్నారు.

ప్రశ్న: ఎన్టీపీసీ సంస్థ సహకారం ఎలా ఉంది?

జవాబు: ఎన్టీపీసీ రామగుండం సంస్థ సీఎస్సార్ ద్వారా సహకారం అందిస్తున్నారు. ఖాజిపల్లిలో కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు, స్వచ్ఛభారత్, బోర్‌వెల్స్‌ను ఏర్పాటుచేశారు. మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం వారికి వినతి పత్రం అందించాం.


ఘనంగా గంగమ్మ బోనాలు

యైటింక్లయిన్‌కాలనీ: గంగామాత బోనాల జాతరను శుక్రవారం యైటింక్లయిన్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం నుంచి బోనాలతో బయలుదేరి డప్పుచప్పుళ్లతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లారు. బోనాలు సమర్పించి సల్లంగ చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు కొలిపాక మురళి, అధ్యక్షుడు గడప సత్యనారాయణ, నాయకులు గడప శంకర్, మాదాసు కనకయ్య, పర్రె రాజనరేందర్ తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో వెళ్తున్న గంగపుత్రులు

సాక్షి పెద్దపల్లి
మన మంథని
శనివారం | ఆగస్టు | 19 | 2017





కమాన్‌పూర్: కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సిద్దిపల్లె లలో రహదారి వెంట ఉన్న డ్రెయినేజీ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దోమలు వృద్ధి చెందకముందే డ్రెయినేజీలో పిచ్చిమొక్కలు తొలగించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

కంప్యూటర్ విద్యలేనట్టేనా?

- జాడలేని బోధకుల నియామకాలు
- సాంకేతిక విద్యకు నోచుకోని పాఠశాలల విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు
- నష్టపోతున్న విద్యార్థులు



కల్వచర్ల పాఠశాలలో వృథాగా కంప్యూటర్లు

రామగిరి(సెంటినరీకాలనీ): ప్రాథమిక స్థాయినుంచే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేసిన కంప్యూటర్ విద్య పడకేసింది. దీంతో ఎంతో సాధించాలనుకున్న ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయింది. మారుతున్న కాలానికి అనుగునంగా ఆధునిక పద్ధతిలో విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ప్రవేశపెట్టింది. బోధనకు ఎన్ఐటీఆర్ ఆధ్వర్యంలో ఐదేళ్ల ఒప్పందంతో ఒక్కో పాఠశాలలో ఇద్దరు బోధకులను నియమించింది. ఐదేళ్ల ఒప్పందం ముగియడంతో వారిని ప్రభుత్వం తొలగించడంతో నాలుగేళ్లుగా బోధకుల నియామకం జరగక పాఠశాలల్లో కంప్యూటర్ విద్య కుంటుపడిపోయింది. కంప్యూటర్లన్ని దుమ్ముపట్టి పోతున్నాయి. 2012లో కాల్ ప్రోగ్రాం కింద రామగిరి మండలంలోని కల్వచర్ల, బేగంపేట, చందనాపూర్ పాఠశాలల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేశారు. నిట్ ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో ఉపాధ్యాయులను నియమించారు. ప్రభుత్వం మళ్లీ నియామకాలు చేపట్టకపోవడంతో బోధించే వారు లేక కంప్యూటర్లు వృథాగా మారాయి. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్న సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యాకుంటు పడిపోయినా చర్యలు చేపట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంప్యూటర్ బోధకులను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

నివేదిక పంపించాం



ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ బోధకులు లేక చాలాకాలమైంది. దీంతో కంప్యూటర్లతోపాటు సీపీయూలు పని చేయకుండా పోతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందించాం. త్వరలోనే నియామకాలు జరిపి కంప్యూటర్ విద్య అందించేందుకు కృషి చేస్తాం.

- చకిలం హరిప్రసాద్, ఎంఈవో, రామగిరి

న్యూస్ బాక్స్

లద్నాపూర్ సర్పంచ్‌పై డీపీవోకు ఫిర్యాదు

ముత్తారం: మండలంలోని లద్నాపూర్ సర్పంచ్ పెద్దపల్లి లక్ష్మి గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడిందని జిల్లా పంచాయతీ అధికారి వేముల సుదర్శన్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామానికి చెందిన పొన్నం సత్యనారాయణగౌడ్ తెలిపారు. 2013 నుంచి 2017 వరకు మంజూరైన నిధులను వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించినట్లు రికార్డులో చూపిస్తున్నప్పటికీ ఆయాప్రదేశాల్లో చేపట్టకుండా నిధులు స్వాహా చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్ఎఫ్‌సీ, టీఎఫ్‌సీ, 13వ, 14వ ఆర్థిక సంఘం నిధులు పెద్దమొత్తంలో దుర్వినియోగం అయినట్లు ఆయన తెలిపారు. ఈపంచాయతీకి అందించిన కంప్యూటర్లు, ఇతర సామగ్రి పక్కదారి పట్టాయని విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కొండగట్టుకు హన్‌మాన్ దీక్షాపరులు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, పారుపెల్లి గ్రామాల్లో 21 రోజుల నుంచి హన్‌మాన్ దీక్ష తీసుకున్న భక్తులు శుక్రవారం మాల విరమణకోసం కొండగట్టుకు తరలివెళ్లారు. హన్‌మాన్ దీక్షపరులు సొత్కు సందీప్‌కుమార్, మీనుగు రాకేశ్, దాసరి సతీశ్, శ్రీనివాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి మహాసభకు నాయకులు

ముత్తారం:హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన బీసీ విద్యార్థి మహాసభకు విద్యార్థి సంఘాల నాయకులు తరలివెళ్లారు. బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు డేగ కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల నాయకులు తరలివెళ్లారు. కొలంపల్లి నరేశ్, తౌట శ్రీనివాస్, తొట్ల తిరుపతి, వంశీ, వెంకటేష్, గాజు రఘుపతి, బర్ల కుమార్, పులి సాయి, డేగ రవి, తుమ్మల కుమార్, రొడ్డ నరేశ్ తదితరులు ఉన్నారు.

ఏఎస్సై కళాధర్‌రెడ్డి బదిలీ

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కళాధర్‌రెడ్డి రామగిరి పోలీస్‌స్టేషన్‌కు శుక్రవారం బదిలీపై వెళ్లారు. కమాన్‌పూర్‌లో మూడున్నర ఏళ్లక్రితం కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో విధుల్లో చేరారు.

గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలి

- డీఏవో తిరుమల్‌ప్రసాద్

ముత్తారం:హరితహారం లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలని హరితహారం మండల ప్రత్యేక అధికారి, డీఏవో తిరుమల్‌ప్రసాద్ సూచించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మట్లాడారు. మండలానికి 5.04 లక్షలు మొక్కలు నాటాలనే లక్ష్యం విధించినట్లు ఆయన తెలిపారు. ప్రతీ గ్రామం పరిధిలో సుమారు 40వేల మొక్కలకు తగ్గకుండా నాటించాలని ఆయన సూచించారు. ఈనెల31లోగా నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. లక్ష్యాన్ని చేరుకోని వారిని ఉపేక్షించేది లేదని తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆయన సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం చేయవద్దని ప్రతిఒక్క అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి హరితహారాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, పీఆర్ ఏఈ రాజ్‌కుమార్, ఏపీవో దయామణి, ఈజీ లక్ష్మణ్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఏవో

లోకల్ వాయిస్

వీధిలో చిమ్మచీకట్లు

కమాన్‌పూర్: కమాన్‌పూర్ మండలంలోని గుండారం గ్రామం జంగిలిపల్లెలో రెండు నెలల నుంచి వీధిలైట్లు వెలగకపోవడంతో వాడలో రాత్రి చిమ్మ చీకటితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పలుమార్లు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికై నా స్థానికుల సౌకర్యార్థం వీధిలైట్లు ఏర్పాటు చేయాలే.



- జంగిలి తిరుపతి, గుండారం

కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనలో విఫలం

ముత్తారం: ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైందని పీడీఎస్‌యూ మంథని డివిజన్ అధ్యక్షుడు గాదం రాకేశ్ ఆరోపించారు. మండలంలోని కేశనపల్లి పంచాయతీ పరిధి దరియాపూర్ శివారులోని మోడల్‌స్కూల్‌ను సందర్శించి సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. మోడల్ స్కూల్స్‌లో ఆధునాతన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు కనీసం ఆట స్థలం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. మోడల్‌స్కూల్, హాస్టల్ చుట్టూ అడవిని తలపించేలా పిచ్చి మొక్కలు మొలిచినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మోడల్‌స్కూల్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పాఠశాల, హాస్టల్ ఆవరణంలో మొలకెత్తిన పిచ్చిమొక్కలను తొలగించి విద్యార్థులకు ఆటస్థలం ఏర్పాటు చేయాలని లేదంటే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. నాయకులు మారుతి, వివేక్, రంజిత్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ

మంథని: వాహనాలు నడిపేప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నుంచి బయటపడవచ్చని మంథని ఎస్సై ఉపేందర్ రావు అన్నారు. శుక్రవారం మంథనిలోని చైతన్య జూనియర్ కళాశాలలో ట్రైనింగ్ కానిస్టేబుల్ ఐతు లూకా ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహదారి భద్రత, ప్రమాదాల నివారణపై వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, డైరెక్టర్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



నేనేరాజు నేనే మంత్రి
శ్రీనివాస(ఫోన్–241688)
లై
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
గౌతమ్‌నంద
ఊర్వశి(ఫోన్–244885)
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

ఫొటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యవర్గం

కమాన్‌పూర్: కమాన్‌పూర్ ఫొటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సందవేన నాగ రాజు యాదవ్, ఉపాధ్యక్షుడిగా ఉప్పు శ్రీని వాస్, అనిల్, ప్రధాన కార్యదర్శిగా,కోశాధి కారిగా బత్తుల రాజును ఎన్నుకున్నారు. ఫొ టో, వీడియో గ్రాఫర్స్ సమస్యలు పరిష్కరిం చాలని కృషి చేస్తానని నాగరాజు పేర్కొన్నా రు. కమిటీ సభ్యులు వడ్లకొండ తిరుపతిగౌడ్, జంగపెల్లి నాగరాజు, బాలు, గోస్కుల కుమా ర్, కొంతం కుమార్, చందు, సదానందం, అజీత్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా తప్పని సరిగా వేయించాలి



కమాన్‌పూర్: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరికి ఎంఆర్(మీజిల్స్–రుబె ల్లా)టీకాలు తప్పనిసరిగా వేయించాలని ప్రభుత్వ వైద్యాధికారి రజిని అన్నారు. శుక్ర వారం మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. వైద్యురాలు మాట్లాడుతూ ఎంఆర్ టీకాతో పిల్లల్లో వచ్చే భయంకర వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ప్రతిఒక్క రికీ ఈ టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ప్రతాప్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ గ్రేస్‌మణి, ఏఎన్‌ఎం దయ మణి, పాఠశాల కరస్పాండెంట్ సౌమ్యవిన య్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడాలి

- పంపు స్టార్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మధు

మంథని: వ్యవసాయంలో వస్తున్న ఆధునిక మార్పులకు అను గుణంగా రైతులు సాంకేతికను వాడాలని ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు సంవృద్ధి సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొబైల్ ఫోన్ సాయంతో పని చేసే పంపు స్టార్ట ర్‌ను ఎమ్మెల్యే మధు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో సమయం కలిసి రావడమే కాకుండా తక్కువ శ్రమతో ఎక్కువ పంట దిగుబడి వస్తాయన్నారు. మొబైల్ ఫోన్ సహాయంతో పనిచేసే పంపు స్టార్టర్లను రైతులు తమ పంట పొలం వద్ద బోరు మోటారుకు అమర్చుకోవడం ద్వారా రాత్రి వేళలో బోరు వద్దకు వెళ్లకుండానే ఇంటి నుంచి మొబైల్ ద్వారా ఆన్ ఆఫ్ చేసే సౌకర్యం కలుగుతుందన్నారు. ఈ పరికరంతో నీటి వృథా తగ్గడమే కాకుండా ఎక్కడి నుంచి అయినా నీటిని పంటకు పెట్టుకునే వీలుంటుందన్నారు. కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, జెడ్పీటీసీ మూల సరోజన, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్,వైఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొబైల్ స్టార్టర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధు

సమస్యలు పరిష్కరించాలని వినతి

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సహకార సంఘం ఉద్యోగులు శుక్రవారం ఎమ్మెల్యే పుట్ట మధు వినతిప త్రం అందించారు. ఉద్యోగులకు భద్రత కల్పించి వేతన సవర ణ చేయాలని, పీఏసీఎస్ సీఈవోలకు బ్యాంకు సూపర్‌వైజర్ స్కేలు, స్టాఫ్ అసిస్టెంట్ కి క్లర్క్, సబ్‌స్టాఫ్‌కి అటెండర్ స్కేలు ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజే శారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సీఈవో బొద్దుల సమ్మయ్య, ఉద్యోగులు దుబ్బాక సదాశివ్, బెజ్జంకి సదానంద్, పిన్నింటి స్వరూపరాణి, మామిడాల అశోక్‌కుమార్, నారమల్ల విద్యాసాగర్, నారమల్ల చిన్నయ్య తదితరులు ఉన్నారు.

గొడవకు దారి తీసిన వాట్సప్ వివాదం

- తన్నుకున్న యువకులు

మంథని: ఓ సామాజిక వర్గానికి చెందిన కొందరు యువకులు వాట్సప్‌లో ఏర్పాటు చేసుకున్న గ్రూపు వివాదానికి దారితీ సింది. గ్రూపులో తిట్ల పురాణంతో మొదలై ఘర్షణకు వరకు వెళ్లింది. శుక్రవారం సాయంత్రం మంథనిలో చోటుచేసుకున్న వివాదం వివరాలు ఇలా ఉన్నాయి. మంథనిలోని రేణుకా ఎల్ల మ్మ దేవాలయం ఎదుట ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు వచ్చిన టీఆర్‌ఎస్ రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్ తన వాహనంలో కూర్చుకున్నాడు. ఇంతలో ఇద్దరు యువకులు వాహనం వద్దకు వెళ్లి వాట్సప్ ఘర్షణపై మాట్లాడడంతో మాటామాటా పెరిగి ఇరువురు ఘర్షణ పడ్డారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసు లు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. తన వాహనం వద్దకు వచ్చి అడ్డుకున్నారని సత్యనారాయణ తెలిపారు.



ఘర్షణ పడుతున్న యువకులు

ఘనంగా పాపన్న జయంతి

మంథని: మంథనిలో సర్వాయి పాపన్న 367వ జయంతి వేడు కలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు నివాసంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దళిత బహుజనుల పోరాటయోధుడిగా రాచరిక పునాదులను కదిలించిన తెలంగాణ శివాజీ అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆజీంఖాన్, గౌడ హక్కుల పోరాట సమితి కార్యదర్శి మాచిడి రవితేజ, నాయకులు కాంతి కుమార్ ,శంకర్, కిరణ్, రాము, వరుణ్,పేరవేన లింగయ్య, బండారి ప్రసాద్, బయ్య శ్రీకాంత్ పాల్గొన్నారు.

ముత్తారం: లద్నాపూర్‌లో సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలను సర్వాయి పాపన గీతా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఓసీపీ2 చౌరస్తా వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



మంథని: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వివిధ గ్రామాల నాయకులు బీవీ స్వామిగౌడ్, ఆరెళ్ళి కొంర య్యగౌడ్, పొన్నం సత్యనారాయణగౌడ్, మేడగోని రాంచెంద ర్‌గౌడ్, తాళ్ళపల్లి చంద్రయ్యగౌడ్, తాటి ఉదయ్‌కుమార్‌గౌడ్, తాటి శ్రీనివాస్‌గౌడ్, మేడగోని రాజీరుగౌడ్ పాల్గొన్నారు.

రామగిరి(సెంటినరీకాలనీ): సర్వాయి పాపన్న జయంతిని శుక్ర వారం రామగిరి మండలం కల్వచర్ల రేణుక ఎల్లమ్మ దేవి ఆలయం ఆవరణలో గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళి అర్పించి ఘనంగా నిర్వ హించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పూదరి సత్య నారాయణగౌడ్ , సర్పంచ్ రేండ్ల అశోక్, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, గౌడ సంఘం అధ్యక్షుడు వీరగోని సారయ్యగౌడ్, నాయకులు పుల్లెల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

మోడల్‌స్కూల్‌లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



ముత్తారం: మండలంలోని కేశనపల్లి పంచాయతీ పరిధి దరియాపూర్ శివారులోని మోడల్ స్కూల్‌లో 2017–18 విద్యాసంవత్సరానికిగాను ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్ర వారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మోడల్ స్కూల్, కళాశాల ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 23 వరకు పాఠశాలలో దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. పదోతరగతిలో 11 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 12, ఎంఈసీలో 32, ఇంటర్ ద్వితీయ సంవ త్సరం ఎంపీసీలో 11, బైపీసీలో 17, ఎంఈసీలో 37, సీఈసీలో 17 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు.

నేడు శ్రీరంగనాయకుల ఆలయంలో ప్రత్యేక పూజలు



ముత్తారం: లద్నాపూర్ శ్రీదేవి భూదేవి సహిత గోదారంగనాయక, శివనాగేంద్ర ఆలయంలో నేడు శనిత్రయోదశిని పుర స్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించనున్నట్లు ఆలయ అర్చకులు సము ద్రాల శ్రీనివాసాచార్యులు తెలిపారు.

ఇంటర్వ్యూ



దుర్గాప్రసాద్‌రెడ్డి

అంశం : నర్రవ్యాధి

ఇన్‌చార్జి పశువైద్యాధికారి, ముత్తారం

ప్రశ్న: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా మేకలు, గొర్రెల్లో సోకే వ్యాధి ఏమిటి?

జవాబు: మేకలు, గొర్రెలకు నర్ర వ్యాధి సోకుతుంది.

ప్రశ్న: వాడుక భాషలో ఈ వ్యాధిని ఏ పేరుతో పిలుస్తారు?

జవాబు: తిక్కరోగం, తిరుగుడురోగం, కుందేటి వెర్రి వ్యాధి అంటారు.

ప్రశ్న: ఈ వ్యాధి ఏకాలంలో ఎక్కువగా వ్యాపిస్తుంది?

జవాబు: వర్షాకాలంలో, తొలకరిలో జోరీగల ఉధృతి ఉన్నప్పుడు ఎక్కువగా వ్యాపిస్తుంది.

ప్రశ్న: ఈ వ్యాధి దేనిద్వారా సోకుతుంది?

జవాబు: ట్రిపనసోమా ఇవాన్సి అనే ఏకకణ పరాన్నజీవి ద్వారా వ్యాధి సోకుతుంది. టభానస్ జాతికి చెందిన జోరిగలు గొర్రెలు, మేకలను కాటు వేయడం ద్వారా సోకుతుంది.

ప్రశ్న: లక్షణాలు ఎలా ఉంటాయి?

జవాబు: దీర్ఘకాలిక దశలో అప్పుడప్పుడు జర్వం, రక్తక్షీణత, మేత తినకపోవడం, బరువు తగ్గడం, పలుచటి జిరుగుతో కూడిన పేడ వేయడం, తీవ్రదశలో జ్వరం, కళ్లు ఎర్రబడడం, గుండ్రంగా తిర గడం, వణకడం, వెర్రి చూపలు చూడడం వంటి లక్షణాలు కనిపి స్తాయి.

ప్రశ్న: ఈ వ్యాధికి చికిత్స ఏమిటి?

జవాబు: బెరినిల్, ట్రిక్విన్–ఎస్, టివాన్సి, నిల్‌బేరి, డైమేజ్, ప్రోజమిన్, ట్రిటిల్, ట్రైబాక్సిన్ మందుల్లో ఒకదానిని తగిన మోతాదులో పశువైద్యుల సలహా, సూచనల మేరకు వాడాలి.

ప్రశ్న: ఈ వ్యాధి నివారణ ఎలా?

జవాబు: క్రిమిసంహారక మందులతో పాకలను శుభ్రం చేస్తూ శుచి, శుభ్రతలను పాటించాలి. జోరిగలను నివారించాలి.

సాక్షి
శనివారం ॥
ఆగస్టు ॥ 19 ॥ 2017
8 & 9

World Photography Day

భళారే చిత్రం



ఫొటో ఎవరికైనా ఓ తియ్యని జ్ఞాపకం.. కళ్లు మూసి తెరిచే లోగా కనుమరుగయ్యే దృశ్యాన్ని శాశ్వతం చేస్తుంది. ప్రస్తుతాన్ని భవిష్యత్తుకు సజీవసాక్ష్యంగా కళ్ల ముందు నిలుపుతుంది. రంగురంగుల అందాలను, అందమైన ప్రకృతిని, సువిశాల ప్రపంచాన్ని తన కంటిచూపుతో నిక్షిప్తం చేస్తూ ఛాయాచిత్రం ఆవిష్కరిస్తుంది. ఫొటో చిత్రకళకు సృజనాత్మకత తోడైతే అబ్బురపరిచే చిత్రాలు శాశ్వతమవుతాయి. సృష్టి అందాలను సునిశితంగా గమనిస్తూ వెలుగునీడలను పదిలపరిచే కెమెరా లోకమిది.. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాలాన్ని కట్టిపడేసి కళ్ల ముందు నిలిపే చిత్రాలపై స్పెషల్ స్టోరీ..

కాలాన్ని కట్టిపడేస్తుంది

ఒక చిత్రం.. వెయ్యి భావాలు స్ఫురింపజేస్తుంది

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ డే

ఫొటోగ్రఫీని శ్వాసిస్తున్న సిరిసిల్ల శేఖర్..



సిరిసిల్లకు చెందిన ఫొటోగ్రాఫర్ మేర్గు చంద్రశేఖర్ ఫొటో గ్రఫీనే జీవితంగా ముందుకు సాగుతున్నారు. సిరిసిల్లలో సిగ్మా ఫొటో స్టూడియో ఏర్పాటు చేశారు. 1995లో రాష్ట్ర ఫొటోగ్రఫీ అకాడమీ నిర్వహించిన పోటీల్లో తొలిసారిగా శేఖర్ అవార్డు పొందారు. 1996లో చండీగడ్‌లో నిర్వహించిన పోటీల్లో కాంస్య పతకం సాధించారు. 1997లో రాష్ట్రస్థాయి అవార్డు ఇలా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతూ 2000 సంవత్సరంలో కోల్‌కతాలో జరిగిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. 2007లో దక్షిణాఫ్రికా పర్యాటక గిరిజనశాఖ, ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిలా ఆర్ట్ ఆఫ్ ఫొటోగ్రఫీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచస్థాయి ఛాయాచిత్ర పోటీల్లో శేఖర్ తీసిన 'హార్ట్‌స్మైల్' బంగారు పతకం సాధించింది. ఈ పోటీలకు 90,256 ఫొటోలను ప్రపంచ వ్యాప్తంగా పంపించగా.. ఫైనల్‌కు 912 ఫొటోలు చేరాయి. ఇందులో సిరిసిల్లకు చెందిన మేర్గు చంద్రశేఖర్ తీసిన ఫొటోకు బంగారు పతకం లభించింది. 2008, 2010, 2011లోను శేఖర్ తీసిన ఫొటోలకు అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి.

సెల్ఫీ.. జమానా

పెద్ద పెద్ద కెమెరాలు కనుమరుగవుతున్నాయి. అంతా ఇప్పుడు సెల్ఫీ మాయ. కళ్ల ముందు జరిగే సంఘటనను సెల్ఫీలో బంధిస్తూ.. సామాజిక మాధ్యమానికి అందిస్తున్నారు. పీఎం నరేంద్రమోదీ నుంచి మారుమూల పల్లెలోని సామాన్యుడి వరకు స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే చాలు ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్నారు. ఇప్పుడు ఫొటోగ్రఫీ సామాన్యుడి చేతిలో అస్త్రమైంది.

ప్రకృతి మిత్రుడు రవి



కోరుట్ల: ప్రకృతి రమణీయత.. గ్రామీణ జీవన విధానాన్ని కెమెరాలో బంధించి ఉత్తమ అవార్డులతో ఫొటోగ్రఫీలో రాణిస్తున్నాడు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామానికి చెందిన తోకల రవి. డిగ్రీ పూర్తిచేసిన తర్వాత 2003 నుంచి 2007 వరకు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌టీయూలో ఫొటోగ్రఫీలో డిప్లొమా పూర్తి చేశాడు. చిన్ననాటి నుంచి గ్రామీణ వాతావరణంలో పుట్టి పెరిగిన రవి పల్లె జీవనాన్ని ఫొటోల ద్వారా చూపడంలో దిట్ట. చదువుకునే రోజుల్లోనే పలు ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొన్నాడు. 2005లో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ నుంచి బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు అందుకున్నాడు. 2007లో బెస్ట్ పోర్ట్‌పోలియో అవార్డు సాధించాడు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో 2011లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో బెస్ట్ ఫొటోగ్రాఫర్ అవార్డు గెలుచుకున్నాడు. ఇటీవల నిర్వహించిన హరిత హారం కార్యక్రమంపై అవగాహన కోసం ఫొటోలు తీసి పలువరి ప్రశంసలు పొందాడు.

'ముత్యాల' చిత్రాలు..



ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి, పాలోజి చక్రి, పాలోజి శ్రీనివాస్ 23 ఏళ్ల క్రితం ఫొటోగ్రఫీని వృత్తిగా ఎంచుకున్నారు. ప్రభాకర్‌రెడ్డి రాచర్ల గొల్లపల్లిలో స్టూడియో ఏర్పాటు చేశారు. ఒడిశా, విశాఖపట్నం అరకులోయలో పర్యటించి నిత్య జీవన దృశ్యాలను తన కెమెరాలో బంధించాడు. ఫలితంగా 1998లో రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నాడు. ఎన్నో ప్రశంసలు, రివార్డులు అందుకున్నాడు. అలాగే పాలోజీ సోదరులు కూడా 23 ఏళ్లక్రితం స్థానికంగా ఫొటో స్టూడియోను ఏర్పాటుచేసి ఎన్నో అద్భుతమైన ఫొటోలు తీసి పలుసార్లు రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు అందుకున్నారు. నిత్యం తమ కళ్లముందు కదలాడే ఎన్నో బతుకు చిత్రాలను కెమెరాలో బంధించి అవార్డులు గెలుచుకున్నారు.

సాధించిన అవార్డులు..

- 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఫొటోగ్రఫీ పోటీల్లో రాష్ట్రస్థాయి తృతీయ బహుమతి
- 2016లో జిల్లాస్థాయి ప్రోత్సాహక బహుమతి అందుకున్నారు.
- 2015లో సిరిసిల్ల డివిజన్‌స్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు.





'అద్భుత' చిత్రాలు..!

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనికి చెందిన సిగిరి ప్రతాపరెడ్డి అద్భుతమైన చిత్రాలు తీస్తున్నాడు. 1984లో ఫొటోగ్రఫీని జీవన వృత్తిగా మలుచుకున్నాడు. ఇప్పటి వరకు పాపికొండలు, ఒడిశా, అరకు, ముంబాయ్, ఢిల్లీలో అద్భుతమైన ఫొటోలు చిత్రీకరించారు. ఇంటర్ వరకు చదివిన ప్రతాపరెడ్డి, ఒకేషనల్‌లో కడప జిల్లాలోని కాకతీయ ఫార్మసీ కాలేజీలో 'డి–ఫార్మసీ' పూర్తి చేశాడు. వెడ్డింగ్, ఆర్ట్, ఫ్యాషన్, విల్డ్ లైఫ్, న్యాచురల్, గిరిజనుల జీవనశైలిపై అనేక చిత్రాలను తన కెమెరాలో బంధించాడు. తన ప్రతిభను దాచుకోకుండా 30 మంది యువకులకు ఉచితంగా కెమెరా వినియోగంపై శిక్షణ ఇచ్చాడు.

'చైల్డ్ లేబర్' చిత్రానికి అవార్డు...

2015–16లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించింది. సిగిరి ప్రతాప్‌రెడ్డి 'చైల్డ్ లేబర్' అనే కాన్సెప్ట్‌కు కాళేశ్వరంలో భక్తులు విడిచిన చెప్పుల జతలకు కాపలాకాస్తున్న ఓ చిన్నారిని తన కెమెరాలో చిత్రీకించి ఫొటోగ్రఫీ పోటీలకు పంపించగా తృతీయ బహుమతి గెలుచుకుంది.

వెలుగు నీడల జ్ఞాపకం.. ఫొటో

సిరిసిల్ల: మోనాలిసా చిత్రాన్ని గీసినపుడు అది తరతరాల తరువాత కూడా కోట్లాది మంది మనసుల్ని దోచుకుంటుందని లియోనార్డోవిన్సీ ఊహించి ఉండకపోవచ్చు. సిల్వర్ అయోడైడ్‌తో దృశ్యానికి శాశ్వత రూపమిచ్చిన తన కళ ప్రపంచ వ్యాప్తంగా సామాన్యులకు చేరువవుతుందని డాగోరే అంచనా వేయకపోవచ్చు. జనజీవనంతో పెనవేసుకున్న ఫొటోగ్రఫీ ప్రియుల మనసుల్ని దోకుంటున్నాయి. ఫొటోగ్రఫీకి సంబంధించి విప్లవాత్మక మార్పు 1839, ఆగస్టు 19న చోటు చేసుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌జేఎం డాగోరే సిల్వర్ అయోడైడ్ విధానం ద్వారా దృశ్యాన్ని శాశ్వతం చేయవచ్చని నిరూపించాడు. ఛాయా చిత్రాలకు ఇదే తొలిఅడుగు. డాగోరే సృష్టించిన చిత్రమే నేటి ఫొటో. అప్పటి నుంచి ఆగస్టు 19ని ప్రపంచ ఫొటోగ్రఫీ డేగా జరుపుకుంటున్నారు. డాగోరే కంటే ముందు జోసెఫ్ నీస్‌ఫర్ దృశ్యాన్ని బంధించడం కోసం విశేష కృషి చేసినా దానిని శాశ్వతం చేయడానికి 8 గంటలు పట్టింది. డాగేరో మాత్రం అరగంటలో ఈ ప్రక్రియ పూర్తి చేసి ఫ్రాన్స్ సైన్స్ అకాడమీకి సమర్పించాడు. ఆ రోజే ఫొటోకు సంబంధించి రాజముద్ర పడింది. 1839లో ఫ్రాన్స్ నుంచి ఇంగ్లాండ్‌కు చేరిన ఫొటోగ్రఫీ అదే సంవత్సరం భారతదేశానికి పరిచయమైంది. 1889లో జార్జిఈస్ట్‌మన్ కొడాక్ బాక్స్ కెమెరాను కనిపెట్టాడు. మీరు క్లిక్ చేయండి మిగిలిన పని మేం చేస్తాం అంటూ ఫొటోగ్రఫీని జనంలోకి తెచ్చాడు.



ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్లు తీసిన కొన్ని అపురూప చిత్రాలు..





కరీంనగర్ ఫొటోగ్రాఫర్ల ప్రతిభ..



కరీంనగర్‌లో మొదటి ఫొటోస్టూడియో 1940లో నెలకొల్పారు. ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ ఆఫ్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ (ఇంగ్లాండ్) సాధించిన ఏకైక వ్యక్తి జిల్లాకు చెందిన ప్రఖ్యాత ఫొటోగ్రాఫర్ బండి రాజన్‌బాబు. కోరుట్లకు చెందిన రాజన్‌బాబు ఫొటోగ్రఫీలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు. ఆయన 1987లో నగ్న చిత్రాలపై థీసిస్ సమర్పించి రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో వర్క్‌షాప్‌లు నిర్వహించి రాజన్‌బాబు ఎందరికో ఈ కళపై ఆసక్తి పెంపొందించారు. జగిత్యాలకు చెందిన అల్లె శ్రీకాంత్, కోరుట్లకు చెందిన బండి వెంకటరమణ, కరీంనగర్‌కు చెందిన బాబురెడ్డి, వేణు, రాజు, సంపత్‌కుమార్, వాసు, గంగాధర్, సదానందం, ఆత్మారాం, జగిత్యాలకు చెందిన రామ్మోహన్, సతీశ్, సిరిసిల్లలో ఎంసీ.శేఖర్, బోడ రవీందర్, కోడం దేవేందర్, కోరుట్లకు చెందిన నాగరాజు, రాజేశం, శేఖర్, మహేందర్, మారుతి, మెట్‌పల్లి రాము, మల్యాల శ్రీను, ఎల్లారెడ్డిపేటకు చెందిన ప్రభాకర్‌రెడ్డి ఫొటోగ్రఫీకి సృజనాత్మకతను జోడించి రాష్ట్రస్థాయి అవార్డులు పొందారు. రాజన్‌బాబు 2011, ఆగస్టు 24న మృతిచెందారు.